


# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

బుధవారం | 15 అక్టోబరు 2025 | పేజీలు 8





సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# 16న ప్రధాని పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: ఈ నెల 16న భారత ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం పర్యటన నేపథ్యంలో శ్రీశైలం వెళ్ళు భక్తులకు దోర్నాల పోలీసు వారు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం మార్కాపురం డిఎస్పీ నాగరాజు దోర్నాల పోలీస్ స్టేషన్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 16వ తేదీన శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనానికి వస్తుండడంతో 16న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు దోర్నాలలోని శ్రీశైలం రహదారిలో గల మల్లికార్జున్ నగర్ వద్ద శ్రీశైలం వైపు వెళ్ళే వాహనాలను నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. అలాగే కర్నూలు రహదారి వైపు వెళ్ళు భారీ వాహనాలను, పెద్దారవీడు మండలం కుంట జంక్షన్ వద్ద నుండి గిద్దలూరు వైపు మళ్ళించడం జరుగుతుందన్నారు. ఘాట్ రోడ్డులో ప్రయాణించు వాహనాలకు ఫిట్నెస్, డ్రైవర్‌లకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. లేని వాహనాలను తనిఖీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. శ్రీశైలం వెళ్ళు వాహనాల డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, అటువంటి వాహనాలను తనిఖీ చేసి దోర్నాలలోనే నిలిపివేస్తామన్నారు. కావున భక్తులు, వాహన దారులు అటవీ శాఖా, పోలీస్ శాఖా వారి హెచ్చరికల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం సిఐ ప్రభాకర్ రావు, ఎస్సై వి.మహేష్ పాల్గొన్నారు.



## జిఎస్‌టీ తగ్గింపుతో దేశ ప్రగతికి సోపానం

నగరం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారుతో డబుల్ బెనిఫిట్స్‌లో భాగంగా సూపర్ 6 & జీఎస్‌టీ 2.0 ప్రకటించటం దేశ ప్రగతికి సోపానమని స్థానిక ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన నగరంలోని ఐరన్ షాపు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నిర్మాణ రంగానికి జీఎస్‌టీతో చేయూత అందించినట్లైందని, వినియోగదారులకు తక్కువ ఖర్చుతో అధిక లాభంతోపాటు భవిష్యత్తుకు మేలైన పెట్టుబడి లభిస్తుందన్నారు. జీఎస్‌టీ తగ్గింపుతో నిర్మాణ రంగానికి కొత్త ఊపు, ఖర్చుల తగ్గుదల లభిస్తుందన్నారు. సిమెంట్‌పై 10%, ఇసుక, వెదురు ఫ్లోరింగ్, వడ్రంగి పని, చెక్క పరికరాలు, సున్నం, ఇటుక, మార్బుల్ & గ్రానైట్ బ్లాక్స్‌లపై 7% వరకు జీఎస్‌టీ తగ్గింపుతో వినియోగదారులకు చేయూతనందిచినట్లైందన్నారు.

## బాణసంచా దుకాణాలకు అనుమతి తప్పనిసరి



నగరం, మేజర్‌న్యూస్: దీపావళి సందర్భంగా తాత్కాలిక బాణసంచా షాపులు ఏర్పాటుచేయదలచిన వారు తప్పనిసరిగా అధికారుల అనుమతి పొందాలని ఎస్ఐ బండ్ల భార్గవ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు ఒక్కో బాణసంచా దుకాణానికి మధ్య దూరం 3 మీటర్లు ఉండాలని, ఎదురెదురుగా దుకాణాలుండకూడదన్నారు. క్లస్టర్‌లో 50 దుకాణాల లోపు మాత్రమే అనుమతి ఉందన్నారు. ప్రాంగణంలోను, చుట్టుప్రక్కల హౌస్ కీపింగ్ తప్పనిసరిగా నిర్వహించాలని, దుకాణం లోపల హాలోజన్ లాంప్స్, అలంకార దుస్తులు, కాగితాలకు అనుమతిలేదన్నారు. అందుకు విరుద్ధంగా ప్రవర్తించిన షాపు యజమానులపై చట్టపరమైన కఠిన చర్యలు గైకొని, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసికొంటామని ఎస్ఐ భార్గవ్ హెచ్చరించారు.



## తెదేపా కార్యకర్తకు నివాళులర్పించిన బిఆర్‌కే

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం పంచాయతీ ఎక్స్ మిల్ట్రీ కాలనీకి చెందిన టిడిపి కార్యకర్త శీలంరవి అకాల మరణంతో మృతి చెందగా మంగళవారం అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ ఎక్స్ మిలటరీ కాలనీని సందర్శించి మృతుడు శీలంరవి మృతదేహానికి నివాళులర్పించి సంతాపాన్ని తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆధర్య పడవద్దు మీ కుటుంబానికి టిడిపి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పేర్లి వెంకటేశ్వరరావు, నాయకుడు నాయుడు నరసింహా మూర్తి, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సోము వీర్రాజును కలిసిన మండల నాయకులు



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: రాష్ట్ర బిజెపి మాజీ అధ్యక్షుడు, శాసనమండలి సభ్యులు సోమువీర్రాజును కనిగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య అధ్వర్యం లో మండల బిజెపి అధ్యక్షుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇండ్లవెంకటసత్యం మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం ఒంగోలు వచ్చిన సోము వీర్రాజును కొండిశెట్టి,ఇండ్లసత్యం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి ఎంఎల్ సి అయినందుకు అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గ పరిధిలో బిజెపి అభివృద్ధికి చేస్తున్న కృషిని అదేవిధంగా కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపాలన గురించి గ్రామస్థాయిలో చేపడుతున్న విస్తృత ప్రచారం ప్రజాస్పందన గురించి సోము వీర్రాజుకు వివరించినట్లు కొండిశెట్టి రమణయ్య, ఇండ్ల సత్యం,రెబ్బా చౌడయ్య తెలిపారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో టిడిపినేత మన్నేపల్లి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రేషన్ అక్రమాలను అరికట్టేందుకు ఇటీవల రూపొందించిన స్మార్ట్ రేషన్ కార్డులను మంగళవారం మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో మండల టిడిపి ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు లబ్ధిదారులకు అందజే శారు. ఈసందర్భంగా మన్నేపల్లి శ్రీనివాసులు, పలువురు మాట్లాడుతూ రేషన్ మాఫియాకు అడ్డుకట్ట వేసి అవినీతి అక్రమాలకు తావులేకు ఒడా రేషన్ సక్రమంగా అందించడానికి ప్రభుత్వం స్మార్ట్ కార్డులు అందజేసినట్లు రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు పారదర్శక పాలన అందించి ప్రజాప్రభుత్వంగా నిలిచినట్లు అదేవిధంగా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సారథ్యంలో అభివృద్ధి సంక్షేమంలో ఆదర్శంగా నిలిచినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి శ్రీనివాసులు, ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య, రేనాటి వెంకటేశ్వర్లు(ఆర్.వి), రెవెన్యూ సిబ్బంది, స్థానిక నాయకులు, రేషన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల అభివృద్ధికి కృషి: ఎంఈఓ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయ వృత్తిలో నూతనంగా చేరిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులు ఎక్కువగా ఉంటారు కాబట్టి వారి అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. దోర్నాల మండలంలో వివిధ రకాల ప్రభుత్వ యాజమాన్యాల కింద మొత్తం 68 మంది నూ తన ఉపాధ్యాయులకు గాను మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలకు 12 మంది, జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలకు 16 మంది, ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ముగ్గురు, గురుకుల పాఠశాలలకు 14 మంది, ఆశ్రమ పాఠశాలకు 13 మంది, ఐటీడీఏ పాఠశాలకు ఐదు మంది, ఏపీ మోడల్ స్కూల్ మల్లికా ర్జునపురంకు ఐదు మంది, మొత్తం 68 మంది ఉపాధ్యాయులు విధులలో చేరి ఉన్నారని వీరు విద్యార్థుల విద్యా భివృద్ధికి కృషిచేసి మండలంకు మంచి పేరు తీసుకుని రావాలని ఎంఈఓ. బి. మస్తాన్ నాయక్ కోరారు. ఎంఈఓ వివిధ పాఠ శాల లను సందర్శించి నూతనంగా విధులలో చేరిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియ జేసి వారికి సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీ టీడబ్ల్యుఆర్ఎస్ ప్రిన్సిపాల్ జయలక్ష్మి, పెంటయ్య, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## బత్తాయి తోటలపై మంగు విపత్తు



పామూరు, మేజర్‌న్యూస్: బత్తాయి, నిమ్మకాయలపై మంగు వ్యాప్తి గణనీయంగా పెరుగుతుందని డాక్టర్ ఆర్ఎస్ఎస్ ఛైర్మన్, స్వతంత్ర శాస్త్రవేత్త, పరిశోధనా కేంద్ర ఛైర్మన్ డాక్టర్ రామిశెట్టి శివశంకర్ తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులకు సూచిం చారు. మంచు ఎక్కువగా కురిసే సమయంలో కాయలపై ఫంగస్ వ్యాప్తి వేగంగా జరుగుతుందన్నారు. పత్రాలపై గోధుమ చుక్కలు, కాయలపై నీటి బిందువులా మచ్చలు, చర్మం పగిలి ఇసుక పేపర్ లాగా గరుకుగా మారితే ఆ కాయలకు మార్కెట్‌లో తక్కువ ధర వస్తుందన్నారు. రాలిపోయిన కాయలు, ఎండిన కొమ్మలు తోటలో ఉండకూడదన్నారు. పశువులు, కుక్కలు, అడవి జంతువులు, మనుషులు కూడా వ్యాధిని ఒక మొక్క నుంచి మరొక మొక్కకు తరలిస్తారన్నారు. వ్యాధి తీవ్రత పెరగకముందే నియంత్రణ చేపట్టాలి అని డాక్టర్ రామిశెట్టి శివశంకర్ తెలిపారు. ఉద్యా నవన రైతులకు ఏమైనా సలహాలు, సూచ నలు కావాలంటే 9849715564కి సంప్రదిం చగలరు అని డాక్టర్ ఆర్ఎస్ఎస్ స్వతంత్ర శాస్త్రవేత్త ఛైర్మన్ రామిశెట్టి శివశంకర్ రైతులకు తెలిపారు.


## నేడు కంటి వైద్య శిబిరం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని బంగ్లా రోడ్డు నందు గల ప్రేమ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ వద్ద బుధవారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ షాలేం రాజు తెలిపారు. మూడో వార్షికోత్సవం సందర్భంగా ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రోగులను ఉచితంగా పరీక్షించి అవసరమైన మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. పేదలకు ఉచిత ఆపరేషన్ కూడా చేయడం జరుగుతుందన్నారు. ప్రత్యేక డిస్కౌంట్ ధరలలో కళ్ళజోళ్ళు ఇవ్వబడునని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆయన కోరారు.



## పేస్ అధినేత గృహప్రవేశంలో ఆకుపాటి

పామూరు, మేజర్‌న్యూస్: పేస్ విద్యా సంస్థల అధినేత మద్దిశెట్టి శ్రీధర్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ శ్రీధర్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి స్వామి చిత్రపటాన్ని అందజేశారు. విద్యారంగంలో పేస్ సంస్థ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.



## అఖిల భారత నిత్య అన్నదాన సేవా సంస్థలో ధీరజ్ కృష్ణ జయంతి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని ఎంపీపీ గుమ్మా పద్మజ యల్లేష్ యాదవ్ తనయుడు గుమ్మా ధీరజ్ శ్రీకృష్ణ యాదవ్ జయంతి సందర్భంగా దీరజ్ ఆత్మకుశాంతి చేకూరాలని మనసారా ఆ దేవుని ప్రార్థిస్తూ శ్రీశైలంలోని భగవాన్ శ్రీకృష్ణయాదవ్ అఖిలభారత నిత్య అన్నదాన సేవ సంస్థలో గుమ్మా ధీరజ్ శ్రీకృష్ణ యాదవ్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ సత్రం మేనేజర్ రాగాల శివయ్య యాదవ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్య అధ్యక్షులు గుమ్మా యల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## స్కాట్ బాల్ టోర్నమెంట్‌లో బంగారు పతకాలు

కొల్లూరు, మేజర్‌న్యూస్: మంగళగిరిలో జరిగిన ఏరోస్కాట్ బాల్ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ లో బాపట్ల జిల్లా కొల్లూరు గ్రామంలోని ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ స్కూల్ కు చెందిన గరికా రిత్విక్,మునిపల్లి పునీత్ లు బంగారు పతకాలు సాధించినట్లు స్కూల్ డైరెక్టర్ నవీన్ పాల్, ప్రిన్సిపాల్ అనితా రాజన్ లు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ స్కూల్ వాతావరణంలో పిల్లలకు క్రీడల పట్ల ఆసక్తి కలిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర స్థాయిలో అవార్డులు సాధించిన గరికా రిత్విక్,మునిపల్లి పునీత్ లను ఉపాధ్యాయులు,విద్యార్థులు అభినందించారు.

# నిర్లక్ష్యం వహిస్తే ఊరుకోను

**గ్రామాలాభివృద్ధి, సంరక్షణ బాధ్యత పంచాయతీ కార్యదర్శులదే: కలెక్టర్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గ్రామాల సమగ్ర అభివృద్ధి, సంరక్షణ బాధ్యత పంచాయతీ కార్యదర్శులదేనని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. ఈ విషయాలలో నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకోబోనని హెచ్చరించారు. ఒంగోలు డివిజన్‌లోని పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ పాత సమావేశ మందిరంలో నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెగ్యులర్ విధులతో పాటు తమ పరిధిలో జరిగే అభివృద్ధి, ప్రభుత్వ ఆస్తులకు భద్రత, పారిశుద్ధ్యం, ప్రజారోగ్యం, తాగునీటి సరఫరా సంబంధిత అంశాలపైన పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పారిశుద్ధ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని ఆయన గుర్తు చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడటంలోనూ పారిశుధ్యము అత్యంత కీలకమన్నారు. ఈ విధులలో మొక్కుబడిగా వ్యవహరిస్తే ఊరుకోబోనని హెచ్చరించారు. వీటికి సంబంధించి ఎలాంటి నిర్లక్ష్యం వహించినా, ప్రజలకు ఇబ్బందులు తలెత్తినా పంచాయతీ కార్యదర్శులే బాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆయా విషయాలకు సంబంధించిన రోజువారీ సమాచారాన్ని తనకు పంపించాలని ఉన్నతాధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిపిఓ వెంకటేశ్వరరావు, జడ్పీ సీఈవో చిరంజీవి, డివిజనల్ పంచాయతీ అధికారి పద్మ పాల్గొన్నారు.



## చిన్నగంజం తీరంలో ఐదవ మృతదేహం లభ్యం

**మత్స్యకారుల వలకు చిక్కిన షారోను మృతదేహం**



చీరాల మేజర్‌న్యూస్: వాడరేవు సముద్ర తీరంలో స్నేహితులతో కలిసి సముద్ర స్నానానికి రెండు ప్రాంతాల నుండి వచ్చిన ఐదుగురు విద్యార్థులు గల్లంతై మృతి చెందిన సంఘటన అందరికీ తెలిసిందే. అయితే గల్లంతైనవారిలో నలుగురు మృతదేహాలు లభ్యం కాగా వాటిని పోస్టుమార్టం చేసి కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించారు. కాగా ఐదవ విద్యార్థి షారోను మృతదేహం కోసం పోలీసులు రెండు రోజులుగా గాలింపు చర్యలు తీవ్రంగా చేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,ఎస్పీ ఉమామహేశ్వర రావు స్వయంగా వాడరేవులో పర్యటిస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అయితే మంగళవారం చినగంజం సమీపంలో తీరంలో వేటకు వెళ్లిన మత్స్యకారుల వలలో షారోను మృతదేహం చిక్కుకున్నట్లు తెలిసింది. దీంతో వెంటనే సమాచారాన్ని మత్స్యకారులు చీరాల పోలీసులకు తెలియజేయడంతో హుటాహుటిగా పోలీసులు, కుటుంబ సభ్యులు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. దీంతో ఐదుగురు విద్యార్థుల మృతదేహాలను పోలీసులు గుర్తించారు.అయితే ఇలాంటి ఘటనలు మరల పునరావతం కాకుండా పోలీసులు,ఉన్నత అధికారులు ఎలాంటి భద్రతా చర్యలు తీసుకుని పర్యటకుల ప్రాణాలు కాపాడుతారో వేచి చూడాలి.



## వ్యక్తిత్వ వికాసంపై డైట్ చాత్రోపాధ్యాయులకు ప్రత్యేక అవగాహన

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మైనంపాడు డైట్ కళాశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఛాత్రోపాధ్యాయులకు వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైట్ ప్రిన్సిపాల్ సామా సుబ్బారావు అధ్యక్షత వహించారు. విద్యార్థులు సబ్జెక్టు వారీగా నైపుణ్యాలను పెంపొందించు కొంటే సర్వతో ముఖాభివృద్ధికి తేలికగా సాధ్యపడునని ప్రిన్సిపాల్ సుబ్బారావు పేర్కొన్నారు. పాండిచ్చేరి యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ ఆంజనేయస్వామి వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం రిటైర్డ్ ప్రొఫెసర్ ఆంజనేయ స్వామిని డైట్ ప్రిన్సిపాల్ సుబ్బారావు, అధ్యాపకులు సత్కరించారు.

## ప్రజా పంపిణీ స్మార్ట్‌కార్డులను పంపిణీ చేసిన టిడిపి శ్రేణులు



పొదిలి, మేజర్‌న్యూస్:నగర పంచాయతీలోని ఒకటో వార్డు బూత్ నంబర్ 217లో గల 25 రేషన్ షాపు వద్ద మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబర్ స్వర్ణగీత, బూత్ కౌన్సిలర్ రాము, జిలాని, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శీను,పట్టణ ముస్లిం మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసీం, సోమిశెట్టి శ్రీదేవి, కంచర్ల శీను, పీవీ సురేష్ బాబు,చల్ల హరి,రేషన్ షాప్ డీలర్ కృష్ణవేణి, సచివాలయం వీఆర్వోలు వరికుంట్ల యాకోబు, మల్లవరపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్‌లో సత్తా చాటిన కొప్పరం విద్యార్థి




సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని కొప్పరం గ్రామానికి చెందిన మొగిలి వీర వెంకట శివ నాగ సిద్ధార్థ అండర్ 11 అండర్ 14 సీనియర్ జూనియర్ క్రికెట్విభాగాలలో అత్యుత్తమ ఆటను ప్రదర్శించాడు నరసరావుపేటలోని కాసు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో ఈనెల 11 12 13 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి టోర్నమెంట్లో ఉత్తమ ఆటలు ప్రదర్శించినట్లు అవార్డును సాధించాడు త్వరలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేందుకు అవకాశం ఉన్నట్లు కోచ్ అఖిల్ తెలిపారు విద్యార్థి నరసరావుపేటలోని సిబిఐటి పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## స్మార్ట్‌రేషన్ కార్డుతో అక్రమాలు నిరోధం



కనిగిరి,మేజర్‌న్యూస్: ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అక్రమాలను నిరోధించ వచ్చునని పట్టణ టీడీపి మాజీ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి అన్నారు. మంగళవారం పాత కూచిపూడి పల్లిలో కనిగిరి ఫుడ్ ఇన్స్‌పెక్టర్ వాడా మనోహర్ రెడ్డితో కలిసి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు పారదర్శకంగా నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో క్యూఆర్ కోడుతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకరావడం జరిగిందన్నారు. నెలలో ఎప్పుడైనా రేషన్ సరుకులు తీసుకోవచ్చునని తెలియజేశారు.

## సకాలంలో సిలబస్ పూర్తి చేయాలి : ఎంఇఓ



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్:విద్యార్థులకు అవసరమైన సెమిస్టర్2 పుస్తకాలతో ఉపాధ్యాయులు సకాలంలో సిలబస్ పూర్తిచేయాలని అదేవిధంగా ఫార్మాటివ్ అసెస్మెంట్2 పరీక్షలు సక్రమంగా పగడ్బంధీగా నిర్వహించాలని ఎంఇఓ ఆర్.కొండారెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు.మంగళవారం పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు సెమిస్టర్ 2 పుస్తకాలు పంపిణీ చేసి అనంతరం మండలంలోని డిజిపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో ఎఫ్ఏ2 పరీక్షల నిర్వాహణతీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ బుధవారం పాఠశాలల్లో అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత దినోత్సవం నిర్వహించి పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషిచేయాలని ఎంఇఓ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కొండారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీ సతీష్ పలువురు ఉన్నారు.

## 17న మహిళా ప్రాంగణంలో మెగా జాబ్‌మేళా



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో సంతనూతలపాడు మండలంలోని ఏండ్లూరు డొంక వద్ద గల మహిళా ప్రాంగణం యందు 10కు పైగా బహుళ జాతీయ కంపెనీలతో ఈనెల 17వ తేదీ శుక్రవారం ఉదయం పది గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మెగా జాబ్ మేళా కార్యక్రమం జరుగుతుందని సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ తెలిపారు. సంతనూతలపాడు నియోజకవర్గం, ప్రకాశం జిల్లాలో 18 సంవత్సరముల నుంచి 30 సంవత్సరముల మధ్య గల పదవ తరగతి నుంచి పీజీ వరకు చదువుకొని ఖాళీగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని ఎమ్మెల్యే విజయ్ కుమార్ అన్నారు.

## షారోను కుటుంబ సభ్యులను ఓదార్చిన కలెక్టర్, ఎస్పీలు

**అధికారులు అందరూ అండగా ఉన్నారని భరోసా**



సూర్య ప్రతినిధి బాపట్ల

వాడరేవు సముద్ర తీరంలో మృతి చెందిన విద్యార్థులలో నలుగురు మృతదేహాలు లభించగా విద్యార్థి షారోను మృతదేహం కోసం రెవెన్యూ పోలీసు అధికారులు గాలింపు చర్యలు తీవ్రంగా చేపట్టారు.ఈ నేపథ్యంలో గల్లంతైన విద్యార్థి షారోను ఆచూకీ ఇంకా తెలియక పోవటంతో తీరం వద్ద రోదిస్తున్న తల్లిని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు ఇద్దరూ ఆమెను పరామర్శించి ఓదార్చారు. ఎట్టి పరిస్థితులలో బిడ్డ ఆచూకీ తెలిసేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని ధైర్యంగా ఉండాలని తాము అండగా ఉంటామని చెప్పారు. షారోను కోసం ప్రత్యేక బృందాలు సముద్రంలో ఏర్పాటు చేయటంతో పాటు డ్రోన్ కెమెరాల ద్వారా పరిశీలిస్తున్నామని వారికి వివరించారు. కుటుంబ సభ్యులకు కావాల్సిన మౌళిక వసతులను అధికారులు ఏర్పాటు చేసి వారికి అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

## స్మార్ట్‌కార్డులు పంపిణీ చేసిన గునుపూడి



పొదిలి, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ కార్డులను మంగళవారం మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, సోమిశెట్టి శ్రీదేవి, మాజీ ఉప సర్పంచ్ షేక్ జిలాని భాష, స్వామి రాజా తదితరులు పాల్గొన్నారు.

# కళామిత్ర జాతీయ పురస్కారానికి 'పుట్టంరాజు' ఎంపిక



అద్దంకి, మేజర్‌న్యూస్: కళామిత్ర జాతీయస్థాయి ప్రతిభా పురస్కారానికి పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి ఎంపికయ్యారు. కళామిత్రమండలి (తెలుగు లోగిలి) ఆధ్వర్యంలో 19వ వార్షికోత్సవం సందర్భంగా మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకలు నవంబర్ 2న ఉదయం 10 గంటలకు ఒంగోలు ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని యన్.టి.ఆర్ కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహిం చబడనున్నాయి. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఎంపికైన తొమ్మిది మంది సాహితీ ప్రముఖులకు కళామిత్ర జాతీయస్థాయి ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేయనున్నారు. వారిలో అద్దంకికి చెందిన కవి, గజల్ రచయిత, విశ్వావసు ఉగాది పురస్కార గ్రహీత పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తికి డా. వంకాయలపాటి రామకృష్ణ స్మారక సాహితీ ప్రతిభా పురస్కారం అందిస్తున్నారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, అవనిగడ్డ ఎమ్మెల్యే, పూర్వ ఉపసభాపతి డా. మండలి బుద్ధప్రసాద్ హాజరు కానున్నారు. ఈ వివరాలను ప్రకటిస్తూ కళామిత్రమండలి (తెలుగు లోగిలి) జాతీయ అధ్యక్షులు డా. నూనె అంకమ్మరావు, "సాహితీ రంగంలో విశిష్ట కృషి చేసిన ప్రతిభావంతుల్ని గుర్తించి గౌరవించడం కళామిత్రమండలి యొక్క ప్రధాన లక్ష్యం" అని పేర్కొన్నారు. ఈ పురస్కారాన్ని పుట్టంరాజు అందుకుంటున్న సందర్భంలో సాహితీ కౌముది గౌరవాధ్యక్షులు వారణాసి రఘురామశర్మ, డి.వి.యం. సత్యనారాయణ, కార్యదర్శి కె.వి. పోలిరెడ్డి, సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి ట్రస్ట్ బోర్డు అధ్యక్షులు చుండూరి మురళి సుధాకరరావు, కె. పాపారావు, నిమ్మరాజు నాగేశ్వరరావు, కుందా సుబ్బారావు, కూరపాటి రామకోటేశ్వరరావు, కొండ కావూరి కుమార్, యు. రాజశేఖర్, మలాది శ్రీనివాసరావు తదితరులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తిని అభినందించారు.



## రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన లక్ష్మీ ప్రియ

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం జిల్లా పరిషత్ బాలికోనత పాఠశాల విద్యార్థిని యార్లగడ్డ లక్ష్మీ ప్రియ రాష్ట్రస్థాయి టెక్ వాండో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దేవరకొండ సరోజిని తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశంజిల్లా స్థాయి తైక్వాండో పోటీలు ఈనెల 6వ తేదీన ఒంగోలులో నిర్వహించి నోట్లు ఆమె తెలిపారు. ఈ పోటీలలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని యార్లగడ్డ లక్ష్మీప్రియ 52 కేజీల విభాగంలో రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తైక్వాం డో నేర్చుకొనడం వలన ఆత్మరక్షణ, శారీరక దారుఢ్యం మానసిక ఉల్లాసంతో పాటు, ఉన్నత విద్య, ప్రభుత్వ ఉద్యో గాలలో కూడా రాష్ట్ర, జాతీయ సర్టిఫికెట్లు ఉపయోగపడ తాయని అన్నారు. పి.ఈ.టి.లు జడ దేవభిక్షం, జరుబుల శ్రావణి, స్టాఫ్ సెక్రెటరి కాల్వ సోమశేఖర్, ఉమ్మిటి వేణుగోపాలరావు, అత్తులూరి వెంకటసుబ్బారావు, అవ్వారు సుజాత, సజ్జా వసుధ కుమారి, ఎల్.అంజమ్మ, టి.గురుమని, డి.ఎల్.లక్ష్మీనారాయణ, బి.వి.కృష్ణమూర్తి, ఎం.బ్రహ్మానందరెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు లక్ష్మీప్రియకు అభినందనలు తెలియజేశారు.

# సెయింట్ ఆన్స్‌లో సైబర్ సెక్యూరిటీపై వర్క్‌షాప్ ప్రారంభం




వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి నందు సైబర్ సెక్యూరిటి, ఎదికల్ హాకింగ్‌పై రెండు రోజుల వర్క్ షాపును నిర్వహించినట్లు కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణ రావు తెలిపారు. సైబర్ సెక్యూరిటి విభాగము వారి ఆధ్వర్యంలో ఇటీవల 2 రోజుల పాటు బి.టెక్ 2 మరియు 3వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు సైబర్ సెక్యూరిటి, ఎదికల్ హాకింగ్‌పై రెండు రోజుల వర్క్ షాపును నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జగదీష్ బాబు తెలిపారు. ఈ వర్క్ షాపును హైదరాబాద్‌కు చెందిన నివి సైబర్ సెక్యూరిటీ ఎథికల్ హాకింగ్ పై రెండు రోజులు వర్క్ షాప్ సొల్యూషన్స్ సిహెచ్ విశ్వనాథ్, సైబర్ మోహన్ రంగ లావణ్య టెక్నాలజీస్ వారి ఆధ్వర్యంలో సెబర్ సెక్యూరిటీ, ఐ.ఒ.టి విభాగాధిపతి డా.ఎస్.ఇంద్రనీల్ తెలిపారు. ఈ వర్క్ షాపును ప్రారంభిస్తు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే జగదీష్ బాబు మాట్లాడుతూ ఆధునిక కంప్యూటర్ టెక్నాలజి ప్రపంచంలో సైబర్ సెక్యూరిటి ఎంతో ప్రాధాన్యత వహిస్తున్నదని టెక్నాలజిని ఉపయోగిస్తున్న ప్రతిఒక్కరు సైబర్ సెక్యూరిటి పై అవగాహన కలిగి తగు రక్షణ చర్యలు తీసుకొని తమ విలువైన డేటా, ధనమును కాపాడుకోవాలని తెలిపారు. విద్యార్థులు సైబర్ సెక్యూరిటి, ఎథికల్ హాకింగ్ లోని ఆధునిక టెక్నాలజి మరియు సాఫ్ట్‌వేర్ల పై అవగాహన పెంపొందించుకోని ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ వర్క్‌షాపులో సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హాకింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించి వివిధ రకాల్కైన సమస్యలకు కోడింగ్‌ను రూపొందించి తగిన పరిష్కారాలును కనుగొనుటపై విద్యార్థులకు అవగాహన కల్పించి వాటిపై ప్రాక్టికల్స్ నిర్వహించారని, సైబర్ సెక్యూరిటీ, ఐ.ఒ.టి విభాగాధిపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.సి.సుబ్బారావు, డైరెక్టర్ (అక్రిడిటేషన్స్) వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ద్వారా ఏపీ పరుగులు

చీరాల, మేజర్‌న్యూస్: విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ద్వారా ఏపీ ప్రభుత్వానికి రూ.10 వేల కోట్ల ఆదాయం రానున్నదని టీడీపీ రాష్టనాయకుడు ఎం.గౌరీ అమర్నాథ్ అన్నారు.చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ జనార్ధన్ కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరీ అమర్నాథ్ మాట్లాడుతూ ప్రపంచం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపే చూసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నా రని అన్నారు... ప్రపంచంలోనే దిగ్గజ కంపెనీ అయిన గూగుల్ ఏఐ హబ్ విశాఖపట్నం లో ఏర్పాటు చేయడం శుభపరిణామన్నారు ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రానికి భారీగా ఆర్థిక, ఉద్యోగ అవకాశాలు రానున్నాయని తెలిపారు.ఇతర సంస్థలూ విశాఖకు వచ్చే అవకాశం ఉందన్నారు. గూగుల్.. విశాఖకు రావడానికి ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ విశేషంగా కృషి చేశారని చెప్పారు. విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్ ఇవాళ చారిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకుందని. ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ సుమారు 15 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడి రానుందని చెప్పారు.

## ప్రధాని మోడీ పర్యటనను విజయవంతం చేయండి



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఈ నెల 16న కర్నూలులో జరుగు ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ పర్యటన సందర్భంగా ప్రధాని మోడీ జీఎస్టీ స్లాబ్‌లలో ఇటీవల చేసిన భారీ తగ్గింపు, వ్యాపార సౌలభ్యం, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నట్లు తెలిపారు. ప్రధాని పర్యటన పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ప్రధాని మోదీ రాక కోసం ప్రజలు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారని తెలిపారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబంలో ముందుగానే దీపావళి పర్వదినం వచ్చినట్లు ఉందన్నారు. మోదీ నాయకత్వంలో భారత ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కుతుందని, అందుకు ఉదాహరణ అంతర్జాతీయంగా మన దేశ ఆర్థిక వ్యవస్థ 4 వ స్థానానికి చేరుకోవడమేనని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయంగా మోదీ జరుపుతున్న ప్రతి పర్యటన దేశ ప్రజలకు కొత్త ఆశలు, ఆకాంక్షలు నింపుతుందని అన్నారు. మోదీ దూరదృష్టి, పారదర్శక పాలన, దేశం పట్ల ఉన్న నిబద్ధత వల్ల భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో నిలుస్తోందని అన్నారు. కర్నూలు జిల్లా ప్రజలు ప్రధాని మోదీని ప్రత్యక్షంగా చూసేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు.



## గార్బేజ్ కలెక్షన్‌ను పరిశీలించిన ఎంపిడివో

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చింతలపల్లి, కొమరోలు గ్రామపంచాయతీలలో డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్‌ను ఎంపీడీవో ఎస్.సత్యం, స్థానిక డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావుతో కలిసి పరిశీలించడం జరిగింది. గ్రామాలలో ఎక్కడే కానీ తడి పొడి చెత్తలు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలించడం జరుగుతుందని అలాగే తడి పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కలిగించడం ప్రభుత్వం నిర్దేశించిన పనిని పంచాయతీ స్థాయిలో చేస్తున్న పరిస్థితిని కూడా ప్రజల్లో అవగాహన కలిగించి, ప్రజలకు ప్రత్యేకంగా ఐవిఆర్ఎస్ కాల్స్ వచ్చినప్పుడు వాస్తవాలను తెలియపరిచే విధంగా, అనవసరంగా వ్యతిరేక సమాధానాలు ఇవ్వకుండా అవగాహన పరచాలని తెలియజేశారు. అలాగే తాతి రెడ్డి పల్లె గ్రామంలో మరమ్మతులకు గురైన జిఎల్ఎస్ఆర్ పైపులైను, వాల్‌లను తయారు చేయించి వినియోగంలోకి తీసుకురావడం జరిగింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలలో ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



బాపట్ల, మేజర్‌న్యూస్: యోగాసనాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ పోటీల్లో బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి పి. డి. వరుణ్ రాజ్, పి. శ్రావణి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. మరో విద్యార్థిని పి. శ్రావ్య తృతీయ బహుమతిని పొందారు. విజేతలు గా నిలిచిన ఈ విద్యార్థులు డిసెంబర్ లో జరిగే జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డా. యన్.రమా దేవి హర్షాన్ని వ్యక్తం చేశారు. డిసెంబర్ 24 నుండి 28 వరకు జరిగే జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొనటానికి సంసిద్ధులవుతున్నారు. వీటిని వెల్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ మరియు యస్. వి. వై. యస్. ఏ యూనివర్సిటీ వారు నిర్వహించబోతున్నారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాస్ సెక్రటరీ మానం నాగేశ్వరరావు విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందిస్తూ, విద్యార్థులను ప్రోత్సహిం చడంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ఎప్పుడూ ముందుం టుందని అన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తున్నటువంటి కళాశాల ప్రిన్సిపాల్, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ యాజమాన్యానికి పీ.డి డాక్టర్ వి.మల్లికార్జున రావు తమ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## చికిత్స పొందుతూ సైనికుడి మృతి



బాపట్ల మేజర్ న్యూస్ బాపట్ల మండలం ఆసోదివారిపాలెం గ్రామానికి చెందిన సైనికుడు ఆసోది గోపిరెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా హైదరాబాదులో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. మృతి చెందిన గోపిరెడ్డికి మాజీ సైనికుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాంద్ర సాంబశివరావు మంగళవారం తెలిపారు.



# ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి

## భూగర్భ జల స్థాయి పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి – జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు డ్వామా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయడంతో పాటు భూగర్భ జల స్థాయి పెరిగేలా చెక్ డ్యామ్స్, ఇంకుడు గుంతల నిర్మాణాలు, చెరువులు, ఫీడర్ చానల్స్ పూడిక తీత పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, డ్వామా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్లోని తన చాంబర్‌లో జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, డ్వామా అధికారులతో సమావేశమై జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అమలు జరుగుచున్న ఫారం ఫాండ్స్, ఇంకుడు గుంతల నిర్మాణాలు, ఫీడర్ ఛానల్స్, సప్లై ఛానల్స్ పూడికతీత పనులు, అమృత్ సరోవర్ పనులు, రోడ్డు ఫార్మేషన్, హార్టికల్చర్, ట్రెంచ్ వర్క్స్, బౌండరీస్, తదితర పనులకు సంబంధించిన అంశాలపై క్లస్టర్ల వారీగా సమీక్షించారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా అమలు జరుగుచున్న వివిధ కార్యక్రమాల నిర్దేశిత లక్ష్యాలను సాధించిన పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డ్వామా పిడి జోసెఫ్ కుమార్, జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని, అందులో భాగంగా వాటర్ షేడ్స్, క్యాటిల్ షేడ్స్ నిర్మాణాలు తదితర పనులకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. జిల్లాలో భూగర్భ జల స్థాయి పెరిగేలా ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులు ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిచేలా అధికారులు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో డ్వామా పిడి జోసెఫ్ కుమార్, డ్వామా సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుంచి గ్రానైట్ ఫ్యాక్టరీలు పున: ప్రారంభం

## ఫ్యాక్టరీ యజమానుల సమ్మె తాత్కాలిక వాయిదా

## యజమానులతో ఎమ్మెల్యే బి.ఎన్, కందుల చర్చలు



చీమకుర్తి, మేజరన్యూస్: గత 14 రోజులుగా చీమకుర్తి ప్రాంతంలోని గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు చేస్తున్న సమ్మె తాత్కాలికంగా వాయిదా పడింది. మంగళవారం స్థానిక వైఎస్ గెస్ట్ హౌస్‌లో సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిలు ఫ్యాక్టరీ యజమానుల అసోసియేషన్ నాయకులతో చర్చలు జరిపారు. గ్రానైట్ సీనరేజ్ వసూలు ఏ ఎం ఆర్ ప్రైవేటు సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించడాన్ని, అదనపు భారాలను మోపడాన్ని నిరసిస్తూ గత 14 రోజులుగా ఫ్యాక్టరీ యజమానులు ఏకతాటిపై నిలిచి సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. సేనరేజ్ పెంపు మరియు అదనపు సుంకం తాము చెల్లించలేమని, సంక్షోభంలో గ్రానైట్ పరిశ్రమ కొట్టుమిట్టాడుతుందని, ఏ ఎమ్ ఆర్ సంస్థ అదనపు సుంకాలు వసూలు వలన తాము తీవ్ర సంక్షోభంలో కూరుకు పోవాల్సి వస్తుందని, ఫ్యాక్టరీలు మూసి వేసుకోవాల్సి వస్తుందని యజమానులు పలువురు ప్రజా ప్రతినిధులకు, మైనింగ్ అధికారులకు విన్నవించుకున్నారు. ఏ ఎంఆర్ సంస్థ ప్రతినిధులతో నాలుగుసార్లు చర్చలు జరిపిన ఫలితం లేకపోయింది. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి లను కలిసి తమ సమస్యలను చెప్పుకున్నారు. మంత్రి వీరాంజనేయ స్వామి చొరవతో భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ను కలిశారు. ఆయన రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తానని ఫ్యాక్టరీ యజమానులకు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిలు చొరవ తీసుకొని స్థానిక వైయస్ గెస్ట్‌హౌస్‌లో గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానుల సంఘాల నాయకులతో చర్చించారు. యజమానుల సమస్యను పూర్తిగా విన్నారు. సంతనూతలపాడు మార్కాపురం ఎమ్మెల్యేలు మాట్లాడుతూ సీనరేజ్ పెంపు సమస్య ఏఎంఆర్ సంస్థ తో వచ్చిన సమస్య ఒక్క చీమకుర్తి ప్రాంతంలోని ఫ్యాక్టరీలకు మాత్రమే కాదని, మార్టూరు, బల్లికురవ ప్రాంతాల గ్రానైట్ ఏరియాలకు కూడా వర్తిస్తుందని పేర్కొన్నారు. అందువల్లనే ఉమ్మడి జిల్లా గ్రానైట్ యజమానులు, ఏఎంఆర్ సంస్థ ప్రతినిధులతో చర్చించాల్సి ఉందన్నారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యేల నుంచి స్పష్టమైన హామీ లభించడంతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానుల సంఘ నాయకులు కాట్రగడ్డ రమణయ్య, లగడపాటి శ్రీనివాసరావు, ఎర్రగుంట్ల శ్రీనివాసరావు, మార్వెల్ బుజ్జి, కే.వెంకట్రావు, చలపతిరావు, రాధాకృష్ణమూర్తి, మల్లినేని వెంకటేశ్వర్లు తాతినేని రాము తదితరులు పాల్గొన్నారు.



# స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహంతోనే 'వికసిత భారత్' సాధ్యం

## 'ఆత్మనిర్భర్ భారత్' గ్రామ స్థాయిలోకి తీసుకెళ్లాలి

## బిజేపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సాహంతోనే వికసిత భారత్ సాధ్యపడుతోందని భారతీయ జనతా పార్టీ శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇందిరా ప్రియదర్శిని కాలేజీ ఫంక్షన్ హాల్‌లో ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు పాల్గొని ప్రసంగించారు. స్వదేశీ వస్తు వినియోగం ప్రాముఖ్యతను వివరించారు. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా వికసితభారత్ – 2047 లక్ష్యాన్ని సాధించవచ్చు అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మరొక ముఖ్య అతిథిగా జోనల్ ఇన్‌చార్జ్ అశోక్ రాజు పాల్గొని ఆత్మనిర్బల్ భారత్ కార్యక్రమాన్ని ప్రతి మండలం, గ్రామస్థాయికి తీసుకువెళ్లాలని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సెల్స్ కో కన్వీనర్ డాక్టర్ ఎన్ఎస్ సూర్య కళ్యాణ చక్రవర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి టి. అశోక్ రెడ్డి, జేవీ నారాయణ, మాకినేని అమర సింహం, మాజీ జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి, టివి కృష్ణారెడ్డి, ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# గూగుల్ రాకతో రాష్ట్ర రూపురేఖలు మారుతున్నాయ్

## ఎమ్మెల్యే నరేంద్రవర్మ రాజు



బాపట్ల మేజర్‌న్యూస్: యువతకు ఉపాధి కల్పించాలని సంకల్పంతో ఒకవైపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోవైపు మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమించి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తున్నారని ఎమ్మెల్యే వేగేసి నరేంద్ర వర్మ అన్నారు. 12 నెలల పాటు శ్రమించి నేషనల్ పాలసీల్లో కూడా మార్పులు చేయించి రెండు లక్షల మందికి ఉపాధి కల్పించి రూ. 1.33 పెట్టుబడులు పెట్టే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడంలో నారా లోకేష్ కృషి అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు. దేశంలోనే 15 బిలియన్ డాలర్ల ఎఫ్‌ఐ ను సాధించడం ఇదే తొలిసారి అని తెలిపారు. గూగుల్ విశాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు అభివృద్ధికి గేమ్ చేంజర్‌గా మరణం ఉందని తెలిపారు.



# నెల్లూరులో మాగుంట జన్మదిన వేడుకలు

## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, ముఖ్యనేతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నెల్లూరులోని కళ్యాణి ఫిల్మ్స్‌లో అభిమానులు ఏర్పాటు చేసిన ముందస్తు జన్మదిన వేడుకల్లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. అభిమానులు మధ్య కేక్ కట్ చేశారు. దర్శి మాజీ శాసనసభ్యులు మద్దిశెట్టి వేణుగోపాల్ మాగుంట మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్చాలు అందజేసి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ ముఖ్య నేతలు, ప్రముఖులు మాగుంటకు కేక్ తినిపించి ముందస్తు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అడవుల సంరక్షణతో పాటు పర్యాటక అభివృద్ధిపై దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : అడవుల సంరక్షణతో పాటు పర్యాటక అభివృద్ధి పైనా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. ఇందుకు అవసరమైన ఆర్థిక సహకారాన్ని జిల్లా యంత్రాంగం తరపు నుంచీ అందిస్తామన్నారు. వివిధ విభాగాల అటవీ శాఖ అధికారులతో మంగళవారం ఆయన ప్రకాశం భవన్లో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో అటవీ ప్రాంత విస్తీర్ణం, నగరవనాల అభివృద్ధి, రోడ్లు, మొబైల్ టవర్ల నిర్మాణాలు వంటి భారీ ప్రాజెక్టులకు అటవీశాఖ అనుమతులు, కోస్తా తీరం వెంట గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్ట్ అభివృద్ధి, రెవెన్యూ రికార్డులలో రిజర్వ్ ఫారెస్ట్ భూముల వివరాలు అప్ డేషన్/మ్యూటేషన్, ఫారెస్ట్, వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్, అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, పర్యాటక అభివృద్ధి, స్థానికులకు జీవనోపాధి కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలు, తదితర అంశాలపై సంబంధిత అధికారులు కలెక్టరుకు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి వినోద్ కుమార్, డీ.ఎఫ్.వో (సోషల్ ఫారెస్ట్) రాజశేఖర్ రావు, గిద్దలూరు టైగర్ రిజర్వ్ డిడి నిషా కుమారి, మార్కాపురం అటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్ షేక్ మహమ్మద్ అబ్దుల్ రవుఫ్, జిల్లా పర్యాటక అధికారి శ్రీరమ్య (ఇంచార్జి), ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాల పిజి విద్యార్థులకు బహుమతులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు వైద్య కళాశాల పిజి విద్యార్థులు సత్తా చాటారు. పలు విభాగాల్లో బహుమతులు సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డా అశోక్ కుమార్ , మైక్రోబయాలజీ హెచ్‌వోడి డా. పద్మ ప్రియ అభినందనలు తెలిపారు. వాధ్య అవినాష్ కుమార్, బి. కృష్ణారావు స్మారక బహుమతిలో మొదటి బహుమతి, డా. యోగరాజ్ ప్రథమ సంవత్సరం పీజీ విద్యార్థి, పీజీ జర్నల్స్ క్రిటికల్ రివ్యూ విభాగంలో లిమొదటి బహుమతి జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇందు కోసం కృషి చేసిన ప్రొఫెసర్స్‌కు వైద్యులు, సిబ్బందికి ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు.

# 83 ఏళ్ళ వృద్ధునికి ప్రాణం పోసిన మెడిక్యూర్ వైద్యులు

## మెడిక్యూర్ హాస్పిటల్‌లో గుండెకు క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతం – మీడియాతో కార్డియాలజిస్ట్ వైద్యులు కె.శ్రీధర్‌బాబు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : 83 ఏళ్ళ వృద్ధునికి మెడిక్యూర్ హాస్పటిల్ వైద్యులు ప్రాణం పోశారు. ఎంతో క్లిష్టమైన గుండె శస్త్ర చికిత్సను విజయ వంతంగా నిర్వహించారు. మంగళవారం నగరంలోని రామ్‌నగర్ 4వ లైన్‌లో ఉన్న హాస్పటిల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కార్డియాలజిస్ట్ డాక్టర్ కె.శ్రీధర్‌బాబు పూర్తి వివరాలను తెలియజేశారు. గుండెలో క్యాల్షియం పేరుకుపోయి స్టంట్ వేయలేని స్థితిలో అత్యాధునిక పరికరం ద్వారా శాస్త్ర చికిత్సను అందించి కాపాడిన పరిస్థితి ఉందని తెలిపారు. ఒంగోలు మండలం కరవది గ్రామానికి చెందిన కె.శేషగిరిరావు 83 సంవత్సరాలు వయస్సు గల వ్యక్తి గుండెజబ్బుతో మెడికూర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నీ సంప్రది ంచారని అన్నారు. వైద్య పరీక్షల అనంతరం




హైదరాబాద్ గాని విజయవాడ గాని తీసుకు వెళ్లాలని వారి కుటుంబ సభ్యులకు తెలియజేసిన ప్పటికీ వారి కుటుంబ సభ్యులు ఇక్కడే మెరుగైన వైద్యం అందించాలని కోరారు. దీంతో ఆత్యా ధునిక టెక్నాలజీని ఉపయోగించి డ్రిల్లింగ్ మిషన్ లాంటి యంత్రం ద్వారా కాల్షియంని కట్ చేసుకుంటూ స్టంట్‌ను వేసి వృద్ధుని ప్రాణాలను కాపాడారు. అదునాత శస్త్ర చికిత్స జిల్లాలోనే ప్రథమం తెలిపారు. 83 సంవత్సరాల వయసులో గుండె ఆపరేషన్ కూడా చేయటానికి వీలుపడని కారణంగా ఈ అత్యాధునిక పరికరం ద్వారా సాధ్యమైందని పేషంటు తమపై నమ్మకం ఉంచి ఈ చికిత్సను అందించుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. రోగి కుటుంబ సభ్యులు సుబ్బారావు మాట్లాడుతూ ఎంత కష్ట పరిస్థితుల్లోనైనా ఇక్కడే వైద్యం అందించాలని కోరామని డాక్టర్ శ్రీధర్‌బాబు రిస్క్‌తో కూడుకున్నటువంటి చికిత్సను చికిత్సను అందించి మా నాన్న ప్రాణాల కాపాడారని వారికి ధన్యవా దాలు తెలియజేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో మెడికూర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మేనేజర్ దాసరి సుధాకర్ పాల్గొన్నారు.

## ఉప్పలపాడులో స్మార్ట్ రేషన్ కార్డులు అందజేత



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ప్రభుత్వం ఇటీవల నూతనంగా తయారుచేసిన స్మార్ట్ రేషన్ కార్డులను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అదేశాలమేరకు మంగళవారం మండల పీఏసియస్ అధ్యక్షుడు చెరుకుపల్లె వెంకటరెడ్డి, పంచాయతీ టిడిపి అధ్యక్షుడు ఇసుకపల్లె తిరపతయ్య, పలువురు నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ లబ్ధిదారులకు రేషన్ సరుకులు సక్రమంగా అందించడానికి అదేవిధంగా ఎటువంటి అవినీతి అక్రమాలు జరగకుండా నిరోధించేందుకు ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నట్లు విశ్వసనీయత పారదర్శక పాలనకు నిదర్శనంగా తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తున్నట్లు నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లె వెంకటరెడ్డి, ఇసుకపల్లె తిరపతయ్య, కె.మౌలాలిరెడ్డి, షేక్ చాంద్ బాషా, పులిరాజశేఖర్, విఆర్వో ఓబులపతి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సజ్జ పంట కోత ప్రయోగాన్ని పరిశీలించిన అధికారులు

పొదిలి, మేజర్ న్యూస్ :మండలంలోని పలకనూతల గ్రామంలో సజ్జ పంట కోత ప్రయోగాన్ని మంగళవారం మండల వ్యవసాయ అధికారి దేవి రెడ్డి శ్రీనివాసరెడ్డి, కనిగిరి డివిజన్ గణాంక అధికారి సుధాకర్లు పరిశీలించారు. అందులో భాగంగా పలకనూతల గ్రామంలోని మాదాల వెంకటేశ్వర్లు పొలంలో పంట కోత ప్రయోగం నిర్వహించారు. దీని ఆధారంగా పంట దిగుబడులు అంచనా వేయడం జరుగుతుందని అలాగే పంట కోత ప్రయోగం నిర్వహించడం వల్ల పంట ఎకరాకు ఎంత దిగుబడి వస్తుందనేది అంచనా వేయచ్చు అన్నారు.అంతేగాక అతివృష్టి, అనవృష్టి సమయం లలో కూడా నష్టాన్ని కూడా అంచనా వేయడం తద్వారా రైతుకి పంట ఇన్సూరెన్సు పథకాలు వర్తింపు జరగడానికి ఈ పంట కోత ప్రయోగాలు ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ నాయకులు ఆదినారాయణ రెడ్డి,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గర్భిణీలు పోషకాహారాన్ని తీసుకోవాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని చిన అలవలపాడు అంగన్వాడీ కేంద్రంలో 8వ రాష్ట్రీయ పోషక మాసం వేడుకలను ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవి ఎస్.పార్వతి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, కిషోర్ బాలికలు సమతుల్య ఆహారం తీసుకోవాలని, స్థానికంగా లభించే తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, పాలు, గుడ్లు, చేపలు, లీన్ మాంసం వంటివి తీసుకోవడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు ఇవ్వాలని, ఆరు నెలల వరకు తల్లిపాలే ఇవ్వాలని, తరువాత అనుబంధాహారంతో రెండు సంవత్సరం వరకు పాలు ఇవ్వాలన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను, పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పోషణ మాసోత్సవ ర్యాలీని నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్త ఎం.జ్యోతి, గ్రామంలోని గర్భవతులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ రాజాబాబును కలిసిన గిద్దలూరు టైగర్ ప్రాజెక్టు డిడి నిషాకుమారి



ఒంగోలు,మేజర్‌న్యూస్ : జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుని మంగళవారం ప్రకాశం భవనంలో అటవీ శాఖ గిద్దలూరు టైగర్ ప్రాజెక్టు డిప్యూటీ డైరెక్టర్ నిషా కుమారి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్చం అందజేశారు. పలు విషయాలుపై చర్చించారు.

## మోడీ ప్రాపకం కోసం ఆ ముగ్గురు పడరాని పాట్లు

### తెలుగువారి ఆత్మగౌరవాన్ని మోడీకి తాకట్టు పెట్టిన చంద్రబాబు

### ఏపీసిసి అధికార ప్రతినిధి సైదా



పొదిలి, మేజర్‌న్యూస్: మోడీ ప్రాపకం కోసం ఆ ముగ్గురు పడరాని పాటుపడుతున్నారని ఏపీ సీసీ అధికార ప్రతినిధి షేక్ సైదా అన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రధాని నరేంద్ర మోడీకి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తాకట్టు పెట్టారని విమర్శించారు. జీఎస్టీ 2.0 విజయో త్సవ సభ పేరుతో ఈనెల 16వ తేదీ కర్నూల్లో ఎన్డీఏ కూటమి సారధ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రధాని మోడీని పిలిచి సభను నిర్వహించి సన్మానం చేయాలనే తలంపు సరైనది కాదన్నారు.ఇది తెలుగు వారి ఆత్మ గౌర వాన్ని మోడీకి తాకట్టు పెట్టడమే నని వివరంగా దుయ్యపట్టారు. దాదాపు 3,220 ఆర్టీసీ బస్సులు, వేలాది వాహనాలు ఏర్పాటు చేసి దాదాపు నాలుగు లక్షల మంది ప్రజలను సమీకరించి కోట్లాది రూపా యల ప్రజాధనం ఖర్చు చేసి ఈ సభ పెట్టడం సమంజసం కాదని హితవు పలికారు.అసలే రాష్ట్ర ప్రభుత్వం పీకల్లోతు అప్పుల్లో కోరుకుని పోయిందని ఇలాంటి పరిస్థితుల్లో అప్పు చేసి పప్పు కూడు అన్న చందంగా చంద్రబాబు వ్యవహరించడం తగదన్నారు.మోడీ తన పదకుండేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్ కి చేసిందేమీ లేదని, అలాంటి ప్రధాని మోడీ ప్రాపకం కోసం చంద్రబాబు, జగన్, పవన్ కళ్యాణ్ లు పోటీ పడుతున్నారని సైదా ఎద్దేవా చేశారు. జీఎస్టీ పేరుతో గబ్బర్ సింగ్ టాక్స్ దేశ ప్రజలపై మోపి 100 లక్షల కోట్లు దేశ ప్రజల నుంచి దోచుకుని, ఇప్పుడు జీఎస్టీ తగ్గింపు పేరుతో నాటకం ఆడుతున్నారని విమర్శించారు.



## నూతన జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ఎంతో మేలు : సూర్య కల్యాణ్ చక్రవర్తి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నూతన జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ఎంతో మేలు కలుగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ సెల్స్ కో – కన్వీనర్ డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి అన్నారు. మంగళవారం ఒంగోలులో నూతన జీఎస్టీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్యాణ్ చక్రవర్తి వినియోగదారులు, వ్యాపారులతో కలిసి మాట్లాడి నూతన జీఎస్టీ విధానంపై అవగాహన కల్పించారు. రత్నదీప్, ఉషోదయ సూపర్ మార్కెట్లలో వినియోగదారులతో మాట్లాడి తగ్గిన ధరలపై వాని అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ స్లాబ్ లలో మార్పులు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ప్రకాశం జిల్లా బీజేపీ అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, ఐటీసెల్ కన్వీనర్ గుర్రం సత్యనారాయణ, జిల్లా జనరల్ సెక్రటరీ జేవీ నారాయణ, జనరల్ సెక్రటరీ అశోక్ రెడ్డి, ఒంగోలు మండలం 5 అధ్యక్షులు గరికపాటి వంశీకృష్ణ, యువ మోర్చ వైస్ ప్రెసిడెంట్ వర్మ, రత్నదీప్ మేనేజర్ యుగంధర్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మోడీజీకి థ్యాంక్స్ అంటూ నినాదాలు చేశారు.

## ప్రభుత్వ ఉన్నతాధికారులను కలిసిన బిల్లా చెన్నయ్య



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ (మైన్స్) ముఖేష్ కుమార్ మీనా, ఏపి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఇన్స్పెక్టర్ జనరల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లను మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. వారి కార్యాలయాల్లో కలిసి పుష్ప గుచ్చాలు అందజేశారు. అనంతరం ఐఏఎస్ అధికారులకు ప్రభుత్వం రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఇరువురు సానుకూలంగా స్పందించారు. బిల్లా చెన్నయ్య వెంట పాటు అనీల్ ఉన్నారు.

## గాడిపర్తివారిపాలెంలో స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని గాడిపర్తివారిపాలెం గ్రామంలో కూటమి ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్‌కార్డులను మంగళవారం పంపిణి చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ సచివాల యం సిబ్బంది, రేషన్ డీలర్ నారిపెద్ది అంజమ్మ, గ్రామ టీడీపీ నాయకులు గమిని ప్రసాద్,జ్యోతి వెంకట రత్నం, గమిని కిష్టరావు, మందలపు రామాంజ నేయులు, బెల్లంకొండ రామాంజనేయులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కల పంపిణీలో కృష్ణ కిశోర్ రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణం వెలుగు కార్యాలయంలో ఇండస్ట్రీ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్ ఎస్ఈ ఆర్‌పి ద్వారా వెదురు మొక్కలు పంపిణీ చేయబడింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి పాల్గొన్నారు. వెదురు ప్రాజెక్ట్ డైరెక్టర్ కుస్మా మొక్కల పెంపు విధానం, వాటి అమ్మకం వల్ల వచ్చు లాభము గురించి ఏ విధంగా సంస్థ ద్వారా పొందాలి అని వివరాలు ఇచ్చారు. అనంతరం క్రిష్ణ కిశోర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంస్థ మొక్కల పెంపకం వలన గ్రామీణ, కొండ ప్రాంత మహిళలు ఆర్థికంగా ఎదుగుదలకు ఇది ఏంతో ఉపయోగకరమైనదన్నారు. అనంతరం మహిళా రైతు కుటుం బాలకు ఈ మొక్కలు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, గిద్దలూరు మండల అధ్యక్షుడు మార్తాల సుబ్బారెడ్డి, సొసైటీ బ్యాంక్ చైర్మన్‌లు బాలఈశ్వరయ్య, రామ సుబ్బయ్య, డిస్ట్రిక్ ఏపీఎం నారాయణ, ప్రాజెక్ట్ డైరెక్టర్ కుస్మా, ఎంపీడీఓ సీతారామరావు, ఏపీఎం శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపిడిఓ

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులోని కొమరోలు వన్, టూ, త్రీ సచివాలయాలను మంగళవారం స్థానిక ఎంపీడీవో ఎస్ సత్యం, డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎనర్జీ అసిస్టెంట్లు సచివాలయంలో సంతకాలు చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసి వెంటనే సిబ్బందిని పిలిచి మందలించగా ఇకముందు సచివాలయంలో అందుబాటులో ఉంటూ తన శాఖ పని చేసుకుంటానని సిబ్బంది తెలియజేయడం జరిగింది. ప్రభుత్వం సర్వేలు, సంక్షేమం, నివేదికలు పేరుతో రకరకాల పనులు అప్పగిస్తున్నందున ప్రభుత్వ సిబ్బంది అందరూ కూడా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా, బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఎవరి బాధ్యతను వాళ్లు విధిగా నిర్వహించాలని సూచించారు. సచివాలయాల్లో హాజరు పట్టీ, మూమెంట్ రిజిస్టర్, ఆన్లైన్ అటెండెన్స్, ఇతర రికార్డులను, పరిశీలించి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. సచివాలయాలలో తాను ఇప్పటివరకు మండలంలో పరిశీలించిన అన్నింటిమీద పే బుక్ రిజిస్టర్లు నిర్వహణ సక్రమంగా లేనట్లు గమనించానని, దీనిని వెంటనే మార్చుకొని మరుసటి వారం 22, 23, 24 తేదీలలో నాలుగు, నాలుగు పంచాయతీల చొప్పున రికార్డులు పరిశీలించడానికి మరల రావడం జరుగుతుందని, అప్పటిలోగా అన్ని టిని చక్కగా పెట్టుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సర్కులర్ జారీ చేయడం జరిగింది. ప్రాము ఖ్యంగా డిడివోలుగా వ్యవహరించే పంచాయతీ కార్యదర్శులు సంబంధించిన సచివాలయ సిబ్బంది కి,పై అధికారుల నుండి వచ్చే సమాచారాన్ని తెలియజేయాలి. అదే విధంగా పనిచేయని సిబ్బందిపై పై అధికారులకు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత కూడా అంతే ఉందని తెలియజేశారు. కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శులు గ్రేడ్ వన్ డి.బ్రహ్మ య్య, జనార్ధన్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆత్మ నిర్భర్‌లో బిజెపి నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వము ప్రతి ఇంటా స్వదేశీ, ఇంటింటా స్వదేశీ( ఆత్మ నిర్భర్ భారత్) కార్యక్రమం జిల్లా అధ్యక్షులు సెగ్గెం శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏంఎల్సి సోము వీర్రాజు, ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమ జిల్లా ఇంచార్జి అశోక్ రాజు పాల్గొన్న ఈ కార్య క్రమం ఒంగోలు ఇందిరా ప్రియదర్శిని లా కాలేజీలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెవి నారాయణ, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, మాజీ జిల్లా ఎస్సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య, కొమరోలు మండల అధ్యక్షులు కె వెంకట రామి రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోము వీర్రాజు మాట్లాడుతూ స్వదేశీ తయారీ వస్తువులను ప్రజలు కొనుగోలు చేసి ఆర్థిక వ్యవస్థ పటిష్ట పరిచే విధంగా ప్రతి బీజేపీ నాయకులు కార్యకర్తలు గ్రామాలలో ప్రజలకు సమావేశాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించి కేంద్ర ప్రభుత్వ ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమం విజయవంతం అవడానికి కృషి చేయాలని కోరారు.



## భూసార పరీక్ష ఫలితాలపై అవగాహన

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు, కాకుటూరివారిపాలెం, ఎం.నిడమానూరు గ్రామాలలో మంగళవారం భూసార పరీక్ష ఫలితాల పత్రాల ప్రాముఖ్యత గురించి రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి శైలజ పాల్గొని మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాలు ఉపయోగాలు గురించి రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చి వాటి నమలపరిచి లాభసాటిగా అభివృద్ధి పొందాలన్నారు. మట్టి నమూనా పరీక్షలు ఆధారంగా ఎరువులు వాడకం ద్వారా పెట్టుబడి తగ్గించి అధిక లాభం పొందు కోవచ్చని తెలిపారు. భూసార పరీక్ష ఫలితాలు కార్డు నందు సమాచారం సకగా తెలుగులో రైతులకు అర్థమయ్యేలా ఏ ఏ పోషకాలు లోపాలు ఉన్నది తరువాత సాగు చేయబోయే పంటలకు అవసరమైన పోషకాలు తగిన మోతాదులో ఉన్నాయా లేవా అని పూర్తి వివరాలు పొందుపరచబడి ఉందనని రైతులకు ఆమె తెలిపారు. నీటి పరీక్షలు చేయించుకోవడం వల్ల కలిగే లాభాలను కూడా ఆమె రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.యుగంధర్ రెడ్డి, విస్తరణాధికారులు రామ కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, గ్రామ సహాయకులు ప్రభాకర్, అజయ్,మెహెరున్నిసా, భరత్, రైతులు పాల్గొన్నారు.

## దర్శి సిఐటియు మహాసభకు తరలిరండి



కురిచేడు, మేజర్‌న్యూస్: దరిశిలో జరిగే సిఐటియు ప్రకాశం జిల్లా 13వ మహాసభలకు కార్మికులంతా తరలిరావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తాండవ రంగారావు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కెవి పిచ్చయ్య మంగళవారం కురిచేడు పంచాయతీ కార్యాలయంలో కలిసి పంచాయతీ కార్మికులతో అన్నారు. కురిచేడు పంచాయితీ కార్మికులలో మహాసభల కరపత్రం ప్రచారం చేసి మాట్లాడుతూ నవం బరు 7నుంచి 9 వరకు దరిశిలో జరుగుతు న్నాయని సిఐటియు కార్మికులకు కనీస వేత నాలు అమలు చేయాలని, ప్రతినెలా ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని కార్మిక, ఉద్యోగుల పక్షాన పోరాడుతుందని సిఐటియు మహాసభలకు దరిశి నియోజక వర్గంలోని ప్రజలంతా సహకరించి జయప్రదం చేయాలని అన్నారు. ఈ ప్రచారం లో పంచాయితీ యూనియన్ నాయకులు కమ్మిలి ఆశోక్ కుమార్, బెంజిమన్, నాసరయ్య, సాల్మన్, లక్ష్మయ్య, పిచ్చమ్మ, ఏసమ్మ, గంటె కుమారి తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కార్డులతో పౌరసరఫరాల వ్యవస్థ ప్రక్షాళన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రేషన్ సరుకుల పంపిణీకి స్మార్ట్ కార్డులు ప్రవేశపెట్టడం వలన పౌరసరఫరాల వ్యవస్థను ప్రక్షాళన చేసి రేషన్ పంపిణీని సక్రమంగా అందించడానికి ఉపయోగపడుతున్నట్లు ప్రభుత్వ కనీస వేతనాల సలహామండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య అన్నారు. మం గళవారం మండలంలోని అరివేముల, జంగం వారిపల్లె, చెర్లోపల్లె, ఏకునాంపురం గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో వెంగయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పరిపాలనలో సాంకేతిక పరిజ్ఞానికి ప్రాధాన్యత ఇచ్చి రేషన్ లబ్ధిదారుల వివరాలు డీలర్ల వివరాలు క్యూఆర్ కోడ్ కూడిన స్మార్ట్ కార్డులు అందిస్తున్నట్లు రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలకు అవినీతికి అడ్డుకట్టవేస్తూ స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, చెర్లోపల్లె సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి, విఆర్వో మాలకొండయ్య, రేషన్ డీలర్లు, స్థానికులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు శక్తి యాప్‌పై అవగాహన



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయిపేట జిల్లా పరిషత్ హైస్కూల్లో మంగళవారం విద్యార్థినీ, విద్యార్థుల కోసం 'శక్తి బృందం' ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వేటపాలెం పిఎస్ఐ కె.జగ్జీవన్ రావు, శక్తి బృందం కానిస్టేబుల్ కె. సుబ్బారావు నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎస్ఐ శక్తి యాప్ గురించి వివరిస్తూ, బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమా మహేశ్వరర్ ఆదేశాల మేరకు చీరాల డి.ఎస్.పి మొయిన్ ఆధ్వర్యంలో ప్రారంభించబడిన శక్తి యాప్ అత్యవసర సమయంలో మహిళలకు తక్షణ సహాయం పొందేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలను అరికట్టడానికి కూడా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, మాదకద్రవ్యాల వాడకం వల్ల వ్యక్తులకు, సమాజానికి కలిగే దుష్పరిణామాలను గురించి వివరించారు. విద్యా ర్థులను ముఖ్యంగా ఆడపిల్లలను ఎవరైనా ఇబ్బంది పెడితే వెంటనే ప్రధానోపాధ్యాయులుకు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో శక్తి బృం దం ఏఎస్ఐ శివకుమారి, సునీత, ధనలక్ష్మి, కానిస్టేబుల్ కె.సుబ్బారావు, ప్రధానోపాధ్యా యులు డి.విజయలక్ష్మి, పి.ఈ.టి ఎస్.శివయ్య తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆశీర్వాద్ మైక్రో ఫైనాన్స్ కార్యాలయానికి తాళం వేసిన బాధిత కుటుంబం

ఎర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఆశీర్వాద్ మైక్రో ఫైనాన్స్ లిమిటెడ్ కార్యాలయానికి తాళం వేసిన రాజశేఖర్ అనే బాధితుడు. విడతల వారిగా 80 గ్రాముల బంగారం తాకట్టు పెట్టి డబ్బులు తీసుకున్న రాజశేఖర్ తన బంగారాన్ని తాకట్టు పెట్టిన 3, 4 నెలల్లో ఎటువంటి నోటీసు ఇవ్వకుండా గడువు తీర కుండానే ఫైనాన్స్ వారు అమ్ముకున్నారని 6 నెలల నుండి ఫైనాన్స్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న తనకు న్యాయం జరగక పోవడంతో, బంధువులతో వచ్చిన బాధితుడు సిబ్బందితో వాగ్వివాదం చేసి వారిని లోపలే ఉంచి ఫైనాన్స్ కార్యాలయానికి తాళం వేసాడు.



## ప్రోటోకాల్‌ను అమలు చేయాలి: ఎంపిపి కమ్మెల


కొల్లూరు,మేజర్‌న్యూస్: ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని ప్రోటోకాల్ ను తప్పనిసరిగా అమలు చేయాలని ఎంపీపీ కమ్మెల నాంచారమ్మ అన్నారు.మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ నాంచారమ్మ మాట్లాడుతూ గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజాప్రతినిధులకు తెలియజేయడం లేదని, అధికారులు, సర్పంచులకు, ఎంపి టిసి సభ్యులకు నిధులు కేటాయింపులు తెలియజేయాల న్నారు. గ్రామా లలో జరిగే కార్యక్రమాల గురించి స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అంది ంచాల న్నారు.సమావేశంలో మండల అధికారులు తమ శాఖల పరిధి లో జరి గిన అభివృద్ధి పనులను వివరించారు.కార్యక్రమంలో ఎండిఓ నరసిం హారా వు,వైస్ ఎంపీపీ మురాల రాంబాబు,జడ్పిటిసి చొప్పర సుబ్బా రావు, ఎంపీటీసీ సభ్యులు,సర్పంచులు వివిధ శాఖల అధికారులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## బాలికల విద్యతోనే సమాజం అభివృద్ధి

కొల్లూరు, మేజర్‌న్యూస్: బాలికలు విద్యావంతులు కావడం ద్వారా సమాజపురోగతి సాధ్యమని అంగన్వాడీ కార్యకర్త ఆదిలక్ష్మి అన్నారు. మం గళవారం స్థానిక గౌడపాలెం అంగన్వాడీ కేంద్రంలో పోషక మాసోత్సవాల కార్యక్రమాలను అంగన్వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సమావే శంలో ఆదిలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు బాలికల అభివృ ద్ధికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి బాలికల అభివృద్ధికి కృషి చేస్తున్నా రన్నారు. బాలికలు సమాజాభివృద్ధికి మూల స్తంభాలు లాంటివార న్నారు.బాలికలకు అన్ని రంగాలలోనూ సమాన అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నా రు. సమాజంలో బాలికలకు విద్య, ఆరోగ్య విషయాలలో ప్రాధాన్యత కల్పించాలని ప్రజలను కోరారు.సమావేశంలో తల్లులు,పురుషులు పాల్గొన్నారు.

## రాతి ముఖమండపానికి రూ. 1,11,116 విరాళం



అద్దంకి మేజర్ న్యూస్. సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం రాతి ముఖమండపం నిర్మాణానికి కోగంటి బసవ పున్నయ్య, సుశీల దేవి జ్ఞాపకార్థం వారి మనవళ్లు శ్యామ్, సంజయ్‌లు రూ.1,11,116 విరాళాన్ని మంగళవారం ఉదయం ఆలయ చైర్మన్ చుండూరు మురళి సుధాకర్ రావు కు చెక్కు అందించారు. అనంతరం దాతలకు స్వామివారి శేష వస్త్రాన్ని, ప్రసాదాన్ని అందించారు. కార్యక్రమంలో ఆంజనేయులు ఉన్నారు.



## కనకదుర్గమ్మ సన్నిధిలో టిడిపి నేత వెంకటేశ్వర్లు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం నందు పామూరు మండలం ఇనిమెర్ల గ్రామ టిడిపి అధ్యక్షుడు, యువనేత నల్లబోతుల వెంకటేశ్వర్లు దంపతులు, ఎనమల లక్ష్మీనారాయణ దంపతులు కుటుంబసభ్యులు కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి నాయకత్వంలో కనిగిరి నియోజకవర్గం అన్నిరంగాల్లో మరింత అభివృద్ధి చెంది ప్రజలు ఆనందంగా ఉండాలని ఇనిమెర్ల పంచాయతీ అభివృద్ధి చెందాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసినట్లు నల్లబోతుల వెంకటేశ్వర్లు తెలిపారు. అర్చకులు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను సత్కరించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

సూర్య www.suryaa.com



# విశాఖలో టెక్ విప్లవానికి నాంది


- రాష్ట్ర చరిత్రలో ఇదొక సువర్ణ అధ్యాయం
- ఏపి భవిష్యత్తు దిశను మార్చే చారిత్రాత్మక పరిణామం
- గూగుల్ రాకతో ఏపిలో విస్తరిస్తున్న ఐటి రంగం
- రూ.15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్
- డేటా సెంటర్లో 1.88 లక్షల మందికి ఉపాధి
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి ఫలితమే
- ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతల హర్షం


**సూర్యప్రతినిధి, ఒంగోలు**










ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఇది ఒక కొత్త యుగం ఆరంభమని, విశాఖకు గూగుల్ రావడం ఏపిలో గేమ్ ఛేంజర్ కాబోతుం దని ఉమ్మడి ప్రకాశం మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ స్వామి, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ఏలూరి సాంబశివ రావు, డాక్టర్ ఉగ్ర నరసిం హారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి, బి.ఎన్. విజయకుమార్, వేగేశన నరేంద్రవర్మలు హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజ సంస్థ గూగుల్ విశాఖలో అడుగుపెడుతున్న నేపథ్యంలో టెక్ విప్లవం ప్రారంభమవు తోందన్నారు. ది కేవలం ఒక పెట్టుబడి కాదు, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ దిశను మార్చే చారిత్రాత్మక పరిణామం అన్నారు. హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ వచ్చిన తర్వాత అక్కడికి అనేక ఐటీ కంపెనీలు క్యూకట్టాయని, ఐటీ కంపెనీల రాకతో హైదరాబాద్ స్వరూపమే మారిపోయిందన్నారు. గూగుల్ రాకతో ఏపీలో ఐటి రంగం విస్తరించబో తోందని పేర్కొన్నారు. రూ. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ విశాఖలో సౌత్ ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్ను నిర్మించబోతోందని తెలిపారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో 1.88 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్రలో ఇదొక సువర్ణ అధ్యాయమని, ఏపి భవిష్యత్ దిశను మార్చే చారిత్రాత్మక ఒప్పందం అన్నారు.

### సీఎం చంద్రబాబు కృషి ఫలితమే

ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్లో మైక్రోసాఫ్ట్‌ను తీసుకువచ్చి నగరాన్ని ఐటీ హబ్‌గా తీర్చిదిద్దిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు అదే దిశగా విశాఖను ఏఐ, డిజిటల్ టెక్ సిటీగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత సంస్థలతో సమావేశమై పెట్టుబడులు తెచ్చి, యువతకు ఉద్యోగ అవకాశాలు సృష్టించే దిశగా సీఎం చేస్తున్న కృషి ఫలితంగా ఈ విజయాలు సాధ్యమయ్యాయని చెప్పారు. సౌత్ ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్ ఏలూరి సాంబశివరావు తెలిపారు. రూ. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ విశాఖలో సౌత్ ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్ను నిర్మించబోతోందని తెలిపారు. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. విశాఖ ఇప్పుడు 'సిటీ ఆఫ్ డెస్టినీ' నుంచి 'సిటీ ఆఫ్ డిజిటల్ ఫ్యూచర్'గా మారబోతోందని అన్నారు.

### పెట్టుబడులకు అనుకూల వాతావరణం

రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 26 ఆధునిక పరిశ్రమల పాలసీలు, వేగవంత మైన సింగిల్ విండో క్లియరెన్స్, పవర్ సప్లై, భూముల కేటాయింపు వంటి అంశాలు పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్నా యని వివరించారు. గత ఐదేళ్ల కంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం 16 నెలల్లోనే రూ. 11.20 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం,9.5 లక్షల ఉద్యోగావకాశాలు సృష్టించబడటం రాష్ట్ర అభివృద్ధికి నిదర్శనం అన్నారు.

### యువతకు గ్లోబల్ అవకాశాలు

గూగుల్ రాకతో రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు అందనున్నాయి. వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు, నైపుణ్యాలను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.వచ్చే విద్యాసంవత్సరం నుండి పాఠ్యాంశాల్లో ఏఐ పాఠాలను చేర్చడం, నైపుణ్య శిక్షణ కేంద్రాలను విస్తరించడం ఇవన్నీ రాష్ట్రాన్ని టెక్ హబ్‌గా నిలబెట్టను న్నాయని తెలిపారు.

### రాష్ట్ర అభివృద్ధిని ఎవరూ ఆపలేరు

పెట్టుబడిదారులను అడ్డుకునేందుకు కొన్ని దుష్టశక్తులు ప్రయత్నించినా రాష్ట్ర అభివృద్ధిని ఎవ్వరూ అడ్డుకోలేరని హెచ్చరించారు. హైదరాబాద్లో మైక్రోసాఫ్ట్ వచ్చినప్పుడు ఐటీ రంగానికి గేమ్ ఛేంజర్ అయినట్టే, ఇప్పుడు గూగుల్ విశాఖకు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివృద్ధికి గేమ్ చేంజర్ అవుతుందని స్పష్టం చేశారు.


## దొనకొండలో ఆయుధ తయారీ పరిశ్రమకు అనుమతులు

**భారత్ డైనమిక్స్ లిమిటెడ్‌కు 1400 ఎకరాలు కేటాయిస్తూ ఆదేశాలు**

**1200 ఎకరాల్లో పరిశ్రమ, మరో 200 ఎకరాల్లో టౌన్ షిప్ నిర్మాణం**

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

ప్రకాశం జిల్లా దొనకొండలో ఆయుధ తయారీ పరిశ్రమకు అనుమతులు ఇచ్చింది. రాయితీ ధరపై భూములు కేటాయిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. భారత్ డైనమిక్స్ లిమిటెడ్‌కు 1400 ఎకరాలు కేటాయిస్తూ ఆదేశాలిచ్చింది. 1200 ఎకరాల్లో పరిశ్రమ, మరో 200 ఎకరాల్లో టౌన్ షిప్ నిర్మాణం చేపట్టనున్నారు. పరిశ్రమ స్థాపనకు రూ. 1200 కోట్లు పెట్టుబడి పెట్టనున్న బీడీఎల్ – పరి శ్రమ ఏర్పాటుతో 600 మందికి ఉపాధి అవకా శాలు మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ఏపీఐఐసీకి ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. రోడ్లు, నీరు, విద్యుత్, మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఆదేశాలిచ్చారు. దొనకొండకు విమాన సౌకర్యం కోసం చర్యలు చేపట్టాలని, ప్రొపెల్లెంట్ ఉత్పత్తి, ఆయుధ వ్యవస్థ ఇంటిగ్రేషన్ కాంప్లెక్స్ స్థాపనకు పరిశ్రమలశాఖ కార్యదర్శి యువరాజ్ ఆదేశాలిచ్చారు.





తిరుమలలోని అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మంగళ వారం ఉదయం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి దర్శించుకున్నారు.

## మహిళలంటే గౌరవం లేని జగన్‌రెడ్డి

**అవమానకర వ్యాఖ్యలు దిగజారుడుతనానికి నిదర్శనం**

**దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆగ్రహం**



దర్శి, మేజర్‌న్యూస్: వైసీపీ నాయకుల మహిళలపై అవమానకర వ్యాఖ్యలను దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఖండించారు. అది వైసీపీ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకుల డిఎన్ఏలోనే మహిళల పట్ల గౌరవం, మర్యాద అనే విలువలు లేవని దుయ్యబట్టారు. ఎప్పటికప్పుడు మహిళలను కించపరిచే మాటలు, ప్రవర్తన కొనసాగుతోందని, మహిళలను ఓటు సాధనంగా మాత్రమే చూస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలప్పుడు అక్కచెల్లెమ్మలమని నటిస్తూ ఓట్లు అడిగి, ఆ తర్వాత వారిని అవమానపరచడం వైసీపీ నాయకుల సంస్కృతి అయిపోయిందని ధ్వజమెత్తారు. బ్రాహ్మనాయుడు చేసిన ఈ వ్యాఖ్యలకు తక్షణమే రాష్ట్రంలోని ప్రతి మహిళకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, లేకపోతే మహిళా లోకం తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.

## రైతులందరికీ సబ్సిడీ విత్తనాలు, ఎరువులు అందించాలి: మంత్రి స్వామి



కొండెపి, మేజర్‌న్యూస్: రైతులందరికి సకాలంలో సబ్సిడీకి విత్తనాలు, ఎరువులు అందించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సంబంధిత అధికారు లను ఆదేశించారు. మంగళవా రం టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం క్యాంప్ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సబ్సిడీకి అవసరమైన విత్తనాలు, సరిపడా ఎరువులు సకాలంలో అందజేయాలన్నారు. రైతులకు సబ్సిడీకి యంత్రాలు యంత్ర పరికరాలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇబ్బందులు లేకుండా వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని మంత్రి స్వామి సూచించారు.

## రహదారుల నిర్మాణం, మరమ్మతులను సత్వరమే పూర్తి చేయాలి: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో జరుగుచున్న రహదారుల నిర్మాణం, పునరుద్ధరణ, మరమ్మతుల పనులను సత్వరమే పూర్తి చేసేలా పనులను వేగవంత చేయాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, ఆర్అండ్‌బి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఒంగోలు కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఆర్అండ్‌బి అధికారులతో సమావేశమై జిల్లాలో జరుగుచున్న రహదారుల నిర్మాణం, పునరుద్ధరణ, మరమ్మతుల పనులు, ప్రతిపాదిత పనులపై సమీక్షించారు.

# అన్నా క్యాంటీన్‌లో నాణ్యత లోపిస్తే సహించేది లేదు

◆ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి, మేజర్‌న్యూస్: పేదవాడి కడుపు నింపేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్న క్యాంటీన్‌లో నాణ్యమైన ఆహారం ప్రజలకు అందించకపోతే సహించేది లేదని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. అన్నా క్యాంటిన్ నందు టిఫిన్‌లో సాంబార్ బాగలేదని ప్రజల ఫిర్యాదు మేరకు మంగళవారం తీగలగొందిలో గల అన్న క్యాంటీన్‌ను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంతమందికి టోకెన్లు ఇస్తున్నారు, భోజనం నాణ్యత ఎలా ఉంది, ఏమైనా లోపాలున్నాయా వంటి వివరాలను నిర్వాహక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అందరితో పాటు కలిసి టిఫిన్ నాణ్యతను పరిశీలన చేసి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనంలో అన్నం గట్టిగా ఉంటుందని, సాంబార్ పలుచగా ఉన్నాయని ఫిర్యాదులు వచ్చాయని, ప్రజలకు రుచికరమైన భోజనాన్ని అందించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నాణ్యత లోపం లేకుండా చూడాలని నిర్వాహకులను సూచించారు. భోజనాలు, టిఫిన్‌లో నాణ్యత పాటించకపోతే ఉన్నతాధికారులకు తెలిపి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్న క్యాంటిన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని నిర్వాహకులకు సూచించారు.



## నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

అద్దంకిచ మేజర్‌న్యూస్: మండలంలోని మణికేశ్వరం గ్రామంలో సోమవారం ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురవడంతో స్థానిక శివాలయం వద్దనున్న ట్రాన్స్ ఫార్మర్ కాలిపోయి త్రాగునీటి సరఫరా లేక గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ తెదేపా నేత కరిముల్లా మంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతో యుద్ధప్రాతిపదికన కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను మంత్రి ఆదేశించారు. దీంతో కాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్ స్థానంలో కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. త్వరితగతిన సమస్యకు పరిష్కారం లభించడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రి గొట్టిపాటి కి కృతజ్ఞతలు తెలిపారు.



## పేదల పక్షం కూటమి ప్రభుత్వం

- మురహరి నరసయ్య

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల కేంద్రమైన హనుమంతునిపాడు గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య ఆధ్వర్యంలో మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, నాయకులు మొండెద్దు చిన్నపరెడ్డి, గంటా రవీంద్రారెడ్డి, జొన్నలగడ్డ హరిప్రసాద్, వీఆర్ఓ డీలర్ మాలకొండ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం, పరిశుభ్రతపై శిక్షణ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా సర్పంచులు, ఉపసర్పంచులు, కార్యదర్శులు సమిష్టిగా ఉండి గ్రామాలో నెలకొన్న చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో థీమ్-5 క్లీన్ మరియు గ్రీన్ విలేజ్ ఆర్ జి ఎస్ ఏ యాన్యువల్ యాక్షన్ ప్లాన్ పై సర్పంచులు, ఉప సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో అధ్యక్షతన నిర్వహించి మాట్లాడుతూ వర్షాకాలంలో వర్షాలు అధికంగా పడుతున్నాయని కాబట్టి మీ గ్రామాలలో చెత్త నిల్వలు లేకుండా ప్రతిరోజు పారిశుద్ధ్య కార్మికులతో చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో రహదారులు పరిశుభ్రంగా ఉంటేనే దోమలు వ్యాప్తి చెందకుండా ఉంటాయని వర్షాలు వచ్చిన వెంటనే రహదారులలో, కుంటలలో నీరు నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు నిలిచి ఉన్న నీటిని బయటకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యదర్శులు, సర్పంచులు, ఉప సర్పంచులు, సమిష్టిగా మీ గ్రామాలను మెరుగుపడే విధంగా కలిసికట్టుగా పని చేయాలన్నారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కట్టా పోలేరమ్మ, కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు, మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచులు ,ఉప సర్పంచ్ లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## మోటారు బైకు ప్రమాదంలో ఇద్దరు మృతి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలో మోటారుబైకు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందిన సంఘటన సోమవారం రాత్రి జరిగినది. వివరాలకు మండలంలోని డిజిపేట పంచాయతీ కిష్టంనాయునిపల్లె గ్రామానికి చెందిన కాటసాని రవి, తిరుపతిరెడ్డి అను వ్యక్తులు సిఎస్ పురం వస్తుండగా మార్గమధ్యంలో అరివేముల ఉప్పలపాడు జంక్షన్ ముందు జాతీయరహదారిపై మతిస్థిమితం లేని వ్యక్తి అడ్డుగా రావడంతో బైకు ఢీ కొనగా అక్కడిక్కడే మృతిచెందగా మోటారుబైకు అదుపుతప్పి కాటసాని రవి, తిరుపతిరెడ్డి ఎగిరిపడి సమీపంలోని పడిపోగా కాటసానిరవి మృతిచెందారు. అపస్మారకస్థితిలో ఉన్న తిరుపతిరెడ్డిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే పోలీసుస్టేషన్ అధికారి అచ్చిరెడ్డి, సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి కేసునమోదు చేశారు. మోటారుబైకు నుండి వ్యక్తికి హెల్మెట్ లేకపోవడంతో బలమైన దెబ్బలు తగిలి మృతి చెందినట్లు వాహనదారులు ప్రతిఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని పోలీసులు సూచించారు.



## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు గతంలో ఉన్న రేషన్ కార్డులను నేటి కూటమి ప్రభుత్వం సరికొత్త విధానాల్లో ప్రతిష్టాత్మకంగా ఏటీఎం కార్డు సైజులో స్మార్ట్ కార్డుల పేరుతో పంపిణీ కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాల్లో పంపిణీ చేస్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని గణపవరం గ్రామంలో రేషన్ దుకాణదారులు ఈ స్మార్ట్ కార్డులను వినియోగదారులకు ఇంటింటికి తిరిగి అందజేశారు. ఈ కార్డులను స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో వీఆర్ఓ శివలింగయ్య కార్డులో ఉన్న సభ్యులను నిల్చోబెట్టి వారి కళ్ళను ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం కార్డును చేతికి అందిస్తూ వారి కనురెప్పలు ఆర్పుతూ ఫోటోలు తీసి ఎవరి కార్డులు వారికి అందజేసే కార్యక్రమాన్ని విస్తృతంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రేషన్ స్మార్ట్ కార్డులు అందుకున్నారు.

## భూసార పరీక్షలపై అవగాహన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న గుడిపాడు, కటకానిపల్లి గ్రామాల్లో జిల్లా వనరుల కేంద్రం, ఒంగోలు వారు భూసార పరీక్షా ఫలితాల కార్డుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డి.ఆర్.సి వ్యవసాధికారి వి.వి.శేషమ్మ భూసార పరీక్షా ఫలితాల కార్డు గురించి వివరించి వీటి ఆధారంగా వివిధ పంటలలో ఎరువుల యాజమాన్యం, జీవన ఎరువుల వాడకం గురించి వివరించారు. భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయాధికారి డి.స్వరూప సమగ్ర ఎరువుల యాజమాన్యం ద్వారా రైతులు సాగు ఖర్చు తగ్గించుకోవచ్చని తెలిపారు. మండల వ్యవసాయాధికారి డి.జవహర్ లాల్ నాయక్ వ్యవసాయ పథకాలు, ఈ పంట గురించి వివరించారు. భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు. అనంతరం ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూల్ నందు 9 తరగతి విద్యార్థులకు స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాం గురించి శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డి.జవహర్ లాల్ నాయక్ నేల ఆరోగ్యం ప్రాముఖ్యత గురించి వివరించారు. ఒంగోలు భూసార పరీక్షా కేంద్రం ఎ.ఒ.డి స్వరూప మట్టి నమూనా సేకరణ, పరీక్షా విధానం, మొబైల్ అప్లికేషన్, టెస్టింగ్ పరికరాలు మరియు పనిచేసే విధానం గురించి వివరించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయధికారి శేషమ్మ మట్టి నమూనా సేకరించే డెమో గురించి వివరించి, చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్, వి.ఎ.ఎ, స్టూడెంట్స్ పాల్గొన్నారు.





## మండలానికి 34 మంది ఉపాధ్యాయులు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: కూటమిప్రభుత్వం ఇటీవల నూతనంగా 34 మంది ఉపాధ్యాయులను త్రిపురాంతకంకు బదిలీపై వచ్చారు. వీరిలో 30 మంది స్కూల్ అసిస్టెంట్లు మరో నలుగురు సెకండ్ గ్రేట్ టీచర్లును కేటాయించినట్లు మండల విద్యాశాఖ అధికారి తులసి మల్లికార్జున్ నాయక్ తెలిపారు.





నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులతో కొన్ని పాఠశాలలోని ఉపా ధ్యాయుల కొరత తీరడంతో పాటు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యాబోధన సక్రమంగా జరుగుతుందని తులసి మల్లికార్జున నాయక్ వెల్లడించారు.



## దుగ్గెంపూడి శివని పరామర్శించిన అన్నా

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని ఇడుపూరు గ్రామ పంచాయితీ పరిధిలోని రాజుపాలెం గ్రామం నందు దుగ్గెంపూడి శివ అనారోగ్యంతో బాధపడు తుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు శివ స్వగృహానికి చేరుకొని పరామర్శించారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు పంపిణీ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం పంచాయతీ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి కార్యక్రమం మంగళవారం మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి అధ్యక్షతన పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తండ్రి ముక్కు నర సారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్మార్ట్ రేషన్ కార్డులు సుఒక్కరికి అందే విధంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కావేటి వెంకట నారాయణ, చీకటి వెంకట సుబ్బయ్య, పెంచికల రామక్రిష్ణ, ఆకుపాటి శ్రీనివాసులు, ఆకుపాటి వెంకటరావు, తిమ్మారెడ్డి పల్లి సర్పంచ్ కూడలి అరుణ-దశరాధ కూట గుండ్ల గ్రామ పార్టీ అధ్యక్షులు దేవిరెడ్డి శ్రీనివాస రెడ్డి, సూరిశెట్టి వెంకటశివ న్నారా యణ, కొప్పు సత్యనారాయణ, గంధం బాలకోట య్య, ఆదినారాయణ, రామకోటయ్య, షేక్ నాసర్ వలి, ఖాసీం, సూరగని వెంకటరమణ, నాగేష్, సూరి శెట్టి వెంకట నారాయణ, ప్రజలు పాల్గొన్నారు.

## సురక్ష యాప్ ద్వారా నకిలీ మద్యాన్ని గుర్తించవచ్చు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: మద్యం వినియోగదారులు తమ కొనుగోలు చేసిన మద్యం బాటిల్స్ అసలు నకిలీ తెలుసుకొనేందుకు సురక్ష యాప్ ద్వారా తెలుసుకోవచ్చని వేమూరు ఎక్సైజ్ సీఐ రవి తెలియజేశారు.మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నకిలీ మద్యాన్ని గుర్తించేందుకు సురక్ష యాప్‌ను ప్రవేశపెట్టిందన్నారు ఈ యాప్ డౌన్లోడ్ చేసుకున్నట్లయితే మద్యం బాటిల్ పై ఉన్న క్యూఆర్ కోడ్ ను అప్లోడ్ చేయడం ద్వారా వారు కొనుగోలు చేసిన మద్యం తెలుసుకోవచ్చన్నారు. ఈ విధానం బీరు బాటిల్స్ కు వర్తించదని ఆయన వివరించారు. మద్యం కొనుగోలుదారులు ఈ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు.

# పవన్ గోపికృష్ణకు ఎమ్మెల్యే ఏలూరి అభినందన



పంగులూరు, మేజర్‌న్యూస్: జీఎస్టీ సేవింగ్ అంశంపై అత్యుత్తమ ప్రతిభ కనబరిచి,ప్రధాని నరేంద్ర మోడీతో ముఖాముఖి కి అరుదైన అవకాశం పొందిన కొండ మంజులూరు హై స్కూల్ విద్యార్థి చాతారాజుపల్లి పవన్ గోపికృష్ణను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గారు అభినందించారు. బొల్లాపల్లికి చెందిన పవన్ గోపికృష్ణ పంగులూరు మండలం కొండ మంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యను అభ్యసిస్తూ, . జిఎస్టి సేవింగ్స్ అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో అద్భుత ప్రతిభ కనబరిచాడు. దీంతో ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు అభినందించారు. పవన్ రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడం పర్చూరు నియోజక వర్గానికి గర్వకారణం అన్నారు. ఈనెల 16న గోపికృష్ణ శ్రీశైలంలో ప్రధాని నరేంద్ర మోదీని కలిసే అవకాశం రావడం అద్భుత ప్రతిభకు నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఎమ్మెల్యే ఏలూరి గారు ఆశా భావం వ్యక్తం చేశారు. విద్యార్థుల అభి వృద్ధికి ప్రో త్సాహం అందిస్తున్న పాఠశాల హెచ్ఎం ఐ అనిత, ఉపాధ్యాయులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేకంగా అభినందించారు.



## వరిలో అగ్గి తెగులు నివారణపై అవగాహన

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: టాటా ర్యాలీస్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులకు వరి పైరులకు సోకే వివిధ రకాల తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై మంగళవారం సాయంత్రం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు ఆర్ ఎస్ ఎమ్ సుబ్బారావు,టి ఎస్ ఎన్ అజయ్ కుమార్‌లు ప్రస్తుత పరిస్థితుల్లో వరి పైరులకు దోమ వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని,దానిని ముందుగా నే రైతులు గుర్తించి తగిన నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా అగ్గి తెగుళ్ల,మెడవిరుపు పంట కు వ్యాపిస్తే అధికంగా నష్టపోవాల్సి వస్తుందని,దీని నివారణకు టాటా కంపెనీ క్యాప్ స్టోన్,డోడ్రియొ వంటి ఉత్పత్తులు వినియోగించినట్లతే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. సుడిదోమ,ఆకుచుట్టుపురుగు,కాండం తొలుచు పురుగు,ఆకునల్లి వంటివి పంటలను ఆశించే ప్రధాన కీటకాలు నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు, అద్దేపల్లి గ్రామాల రైతాంగం పాల్గొన్నారు.



## జీవన ఏరువుతో భూసారం పెంపు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: జీవన ఎరువులతో భూసారం పెంపొంది అధిక దిగుబడులను సాధించవచ్చని బాపట్ల ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ కె. అచ్యుతరాజు అన్నారు.కర్లపాలెం శాఖా గ్రంధాలయం వద్ద ఆచార్య రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో జీవన ఎరువుల పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్యుతరాజు మాట్లాడుతూ జీవన ఎరువులు వాడటం వల్ల పంటలో బ్యాక్టీరియా,పొంగస్ తగ్గుతుందన్నారు. రసాయనాలు లేకుండా మొక్కకు పోషకాలను అందిస్తుందన్నారు.దీని వలన యూరియా వాడకం కూడా తగ్గుతుందన్నారు. జీవన ఎరువులు కావలసిన రైతులు ఆయా గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాలను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కదిరి బాబూరావు కళాశాల విద్యార్థులు,రైతులు పాల్గొన్నారు

## ఈతకు వెళ్లి సగిలేరు వాగులో యువకుడి మృతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొండపేట గ్రామ సమీపంలోని సగిలేరు వాగులో ఈతకు వెళ్లి గిద్దలూరు పట్టణంలోని రామాలయం వీరికి చెందిన సయ్యద్ ఆసిఫ్(22) అనే యువకుడు మృతి చెందాడు. అంతకు ముందు వాగులో గల్లంతయిన యువకుడిని స్థానికులు, అధికారులు కలిసి వాగు నుంచి వెలికి తీశారు. యువకుడు స్వల్పంగా ప్రాణం ఉన్నట్లు మెదలడంతో బతికి ఉండే అవకాశం ఉందని కుటుంబ సభ్యులు, గిద్దలూరు సీఐ సురేష్ తన వాహనంలో హుటాహుటిన గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సిపిఆర్ చేసిన వైద్యులు అప్పటికే యువకుడు మృతి చెందినట్లుగా నిర్ధారించారు. యువకుడు మృతితో కుటుంబ సభ్యులు బోరున విలపించారు.



## గోమాతలను గో ఆశ్రమానికి తరలింపు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆవుల యజమానులకు అనేక సార్లు నోటీసులు ఇచ్చిన నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన పట్టణంలో సంచరించు ఆవులను పట్టుకొనడం జరిగినదని మున్సిపల్ కమిషనర్ రఘునందన్ రెడ్డి అన్నారు. పట్టుకొని సంరక్షణలో ఉన్న ఆవులను నేడు గో ఆశ్రమానికి తరలించడం జరుగుతుందని కమిషనర్ రఘునందన్ రెడ్డి తెలిపారు.

## రోడ్లపై నీరు చేరకుండా చర్యలు చేపట్టాలి



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: వర్షపు నీరు రోడ్ల మీద నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని నగర మేయర్ గంగాడ సుజాత, కమి షనర్ కె వెంకటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరం లోని ఇందిరమ్మ కాలనీ, కొప్పోలు ప్రాంతాలలో వారు పర్యటించారు. ఇందిరమ్మ కాలనీ నుంచి కొప్పోలు మెయిన్ రోడ్డు వరకు డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేని కారణంగా వర్షపు నీరు రోడ్లమీద ఉండటాన్ని వారు గుర్తించారు. తక్షణమే ఖచ్చా కాల్వలు ఏర్పాటు చేసి వర్షపునీరు రోడ్లమీద ఉండకుండా పోతురాజు కాలువలో కలిసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఖచ్చా కాల్వలు తవ్వేందుకు కార్పొరేషన్ సర్వేయర్ ద్వారా వెంటనే మార్కింగ్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా ఇందిరమ్మ కాలనీలో పలు రోడ్లు, కాల్వలను వారు పరిశీలించారు. స్థానికులతో మాట్లాడారు. రోడ్లు, కాల్వలు లేనందున వర్షపునీరు ఇళ్ల మధ్యన నిల్వ ఉంటుందని స్థానికులు మేయర్, కమిషనర్ దృష్టికి తీసుకు వచ్చారు. అవసరమైన చోట్ల రోడ్లు, కాల్వలు నిర్మించేందుకు అంచనాలు తయారు చేయాలని అసిస్టెంట్ ఇంజనీర్ అంజిరెడ్డికి సూచించారు. అనంతరం రెండో డివిజన్ కేశవరాజు కుంటలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద నిర్మిస్తున్న గృహాలను మేయర్, కమిషనర్ హౌసింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ పర్యటనలో కార్పొరేషన్ ఇంజనీర్ ఏసయ్య, తదితరులు ఉన్నారు.

## శానిటేషన్ తాగునీటిని పరిశీలించిన డిపిఓ



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సంతనూతలపాడులో మంగళవారం శానిటేషన్, ఓహెచ్ఎస్ఆర్ తాగునీటి ట్యాంకు, ఎస్‌డబ్ల్యూ పిసి.కేంద్రం, గార్బేజ్ కలెక్షన్, స్వామిత్వ సర్వేలను జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు పరిశీలించారు. వాటర్ ట్యాంక్ వద్ద ఇంజనీరింగ్ అసిస్టెంట్ ద్వారా వాటర్ టెస్టింగ్ చేయించారు. 15 రోజులకు ఒకసారి ఓహెచ్ ఎస్ఆర్ ట్యాంకును క్లీన్ చేయాలని డిపిఓ వెంకటేశ్వరరావు పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. డ్రింకింగ్ వాటర్ కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు ట్యాంక్ పరిసరాలు పరిశుభ్రం చేయించాలన్నారు. ఇంటింటా ఆయన సందర్శించి గార్బేజ్ కలెక్షన్‌ను పరిశీలించి తడి చెత్త పొడి చెత్తను వేరు చేయాలని డిపిఓ సూచించారు. ఎస్‌డబ్ల్యూపిసి కేంద్రంలో వర్మి కంపోస్టును డిపిఓ వెంకటేశ్వరావు పరిశీలించి కంపోస్ట్ అమ్మకాలు నిర్వహించాలన్నారు. కార్యక్ర మంలో ఎంపీడీవో డి.సురేష్ బాబు, డిప్యూటీ ఎంపీడీవో పి.రవికుమార్, ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెం ట్ ఇంజనీర్ మధుసూదన్‌రావు, పంచాయతీ కార్యదర్శి ఎన్.ప్రతాప్ కుమార్, డిస్టిక్ రిసోర్స్ పర్సన్ చక్రదర్, నియోజకవర్గ రిసోర్స్ పర్సన్ జయ శంకర్, గ్రామపంచాయతీ ప్రతినిధులు బాబు రావు, శిఖామణి, పంచాయతీ శానిటేషన్ సిబ్బంది, క్లాప్ మిత్రాలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయులకు యుటిఎఫ్ శుభాకాంక్షలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఇటీవల మెగాడియస్సీ ద్వారా ఎంపికై శనివారం మండలంలోని అంబవరం, డిజిపేట, సిఎస్‌పురం, శీలంవారిపల్లె, నల్లమడుగుల, అరివేముల, పెదగోగులపల్లె, సి.నాగులవరం, పెదరాజుపాలెం పాఠశాలల్లో విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులకు మండల యుటిఎఫ్ (ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్)తరపున శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు యుటిఎఫ్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా పలువురు యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ సమాజాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలంటే విద్యారంగంతో సాధ్యమని విద్యావ్యవస్థలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేలా బాధ్యతగా సేవలు అందించి సమాజంలో పాఠశాలల పరిధిలో గౌరవం గుర్తింపు తెచ్చుకోవాలని తెలిపి నూతన ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు వి.సాంబశివరావు, యన్.వెంకటరామయ్య, జి.వేమనారాయణ, షేక్ పాదుషా, యన్.తిరపతయ్య, జె.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



## వార్డులు సందర్శించిన కమిషనర్ రఘునందన్ రెడ్డి

బాపట్ల , మేజర్‌న్యూస్: బి సి రోడ్ లోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ప్రధాన రోడ్ వెంబడి పారిశుద్ధ్యం పనులను స్వయంగా కమిషనర్ పరిశీలించారు. ప్రధాన రోడ్ల వెంబడి ఎక్కడ కూడాను చెత్త నిలువలు లేకుండా ఎప్పటికప్పుడు తరలించాలని సూచించారు. ఒకటో వార్డు బేతని కాలనీనందు పర్యటించి స్థానిక ప్రజలను అడిగి నీటి సరఫరా సక్రమంగా దొరుకుతుందా లేదా సరఫరా లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు కూడా మాతో సహకరించాలని కోరారు ప్రతిరోజు డోర్ టు డోర్ పారిశుధ్య నిర్వహణలో విషయంలో అలసత్వం వహించరాదని పారిశుధ్య కార్మికులకు సూచించారు.



## నీట మునిగిన కాలనీలకు సరైన మౌలిక వసతులు కల్పించాలి: సిపిఎం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:పట్టణంలో నీట మునిగిన నివాస ప్రాంతాలకు సరైన మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య కోరారు. మంగళవారం పట్టణంలో గంగపుత్ర కాలనీ బేతని కాలనీ పేట జగనన్న కాలనీ ప్రాంతాలను ఆయన సందర్శించి అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు తోడు వర్షపు నీరు తోడై అనేక సమస్యలు చుట్టుముంటాయని వాపోయారు. పురపాలక సంఘ నాయకులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు.



## చీమకుర్తిలో కుక్కల స్వైర విహారం

చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి పట్టణంలో కుక్కల స్వైర విహారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. కుక్కల బెడద రోజురోజుకు పెరుగుతుంది. పగలు,రాత్రి తేడా లేకుండా కుక్కలు ప్రధాన రహదారులు, వీధులలో గుంపులు గుంపులుగా సంచరిస్తుండటంతో ఎక్కడ తమపై దాడి చేస్తాయోనని చిన్నారులు వృద్ధులు మహిళలు భయపడుతున్నారు. కుక్కల నివారణకు మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు తలెత్తుతున్నాయి. ఇకనైనా సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులు కుక్కలను పట్టి దూరంగా వదలాలని ప్రజలు కోరుతున్నారు.

# రాజకీయ చైతన్యం కలిగి ఉండాలి




చీరాల మేజర్‌న్యూస్: విద్యార్థి దశ నుండి రాజకీయ చైతన్యం కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు తమ ప్రాంతంలో సమస్యలపై అవగాహన కలిగి ఉండి, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకొని ముందుకు వెళ్లాలని ఉండవల్లి శ్రీనివాస్‌రావు, ద్రాక్షారపు సూరి బాబు యువతకు పిలుపునిచ్చారు. చీరాలలోని ఆంధ్ర ప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్ నందు చీరాల ప్రజాసంఘాల సహకారంతో రాజకీయ శిక్షణ తరగతులలో భాగంగా బహుజన పాత్ర –సామాజిక బాధ్యత – రాజకీయ ప్రాధాన్యత అనే అంశాలపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం నుండి వచ్చిన ఉండవల్లి శ్రీనివాసరావు, విజయవాడ నుండి వచ్చిన ద్రాక్షారపు సూరిబాబు అధ్యక్షత వ్యవహరించారు, శిక్షణా తరగతులకు కోఆర్డినేటర్‌గా కాకినాడ నుండి వచ్చిన సత్యకృష్ణ, తన్నీరు విజయ్ బాధ్యతలు నిర్వహించారు సభ అధ్యక్షులుగా ఉటుకూరి వెంకటేశ్వర్లు నిర్వహించారు. చుండూరు వాసు, డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతు రాజ్యాంగం పట్ల మరియు అన్ని ప్రభుత్వ వ్యవస్థల మీద తీరిటికల్ మరియు ప్రాక్టికల్ నాలెడ్జిని పెంచుకోవాలని, ఇతరుల సమస్యను మన సమస్యగా భావించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపేరు. ఈకార్యక్రమానికి సీనియర్ సిటిజషన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గాదె హరిహరరావు, మార్కాపురం వెంకటరామారావు, కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరు వాసు, చీరాల బిజెపి నాయకులు డాక్టర్ తాడివలస దేవరాజు, తడవర్తి రఘు, జనసేన నాయకులు గూడూరి శివప్రసాద్, చైతన్య మనో వికాస్ చైర్మన్ వెంకన్న బాబు, జన జాగృతి సభ్యులు రాధాకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సమక్షంలో సీ మౌత్ కొలతల సర్వే



చీరాల మేజర్‌న్యూస్: ఈపురుపాలెం కరకట్ట సీమౌత్ కు సంబంధించి కొలతల కొరకు సోమవారం మండల సర్వే అధికారులు వచ్చారు. అయితే, అక్కడ మత్స్యకారులు సర్వే అధికారులతో వాగ్వాదానికి దిగి కొలతలను కొలవకుండా వారిని తిరిగి పంపించారు. తరువాత, మంగళవారం జిల్లా అధికారులు, బాపట్ల ఆర్డీవో, ఎమ్మార్వో, పోలీస్ అధికారులు, మండల సర్వే అధికారులు మరియు ఇతర సిబ్బంది కలసి సీమౌతికి సంబంధించిన కొలతలను సక్రమంగా కొలిచారు. ఆ కొలతల ఆధారంగా చుట్టుపక్కల హద్దులను కూడా నిర్ధారించారు. కొలతలు కొలిచేటప్పుడు మత్స్యకారులు మాకు బాగా సహకరించారని బాపట్ల ఆర్డిఓ గ్లోరీయ తెలిపారు. బాపట్ల ఆర్డీవో గ్లోరీ తెలిపినట్టు, కరకట్టకు సంబంధించిన కొలతలు మరియు హద్దులను సక్రమంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఈతర్వాత, సీమౌత్‌కు సంబంధించిన పూర్తి వివరాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, ఆయన పరిశీలన తర్వాత తగిన నిర్ణయాలు తీసుకుంటారని ఆర్డీవో పేర్కొన్నారు.

## రైళ్లుపై రాళ్లు విసిరిన అల్లరి మూకలు అరెస్ట్




చీరాల మేజర్‌న్యూస్: వేగంగా వెళ్తున్న రైళ్లపై గులక రాళ్లు విసిరిన అల్లరి మూకలను చీరాల ఆర్పీఎఫ్, జిఆర్పిఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. సందర్భంగా చీరాల ఆర్పిఎఫ్ పోలీస్ స్టేషన్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ వివరాలు వెల్లడించారు. ఈ నెల 12వ తేదిన చీరాల ఆరో బి సమీపంలో గూడ్స్ రైలు అదేవిధంగా వెంటనే అటుగా వచ్చిన విక్రమ సింహపురిరాళ్లు విసిరడంతో కోచ్ పైన గ్లాసులు పగిలిపోయి. ప్రయాణికులకు త్రుటిలో ప్రమాదం తప్పిందని చెప్పారు. అయితే ఈ రాళ్లు విసిరే ముఠా కోసం ఆర్పిఎఫ్ ఏఎస్ఐ రమేష్ బాబు, ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్ టీమ్ గా ఏర్పడి గాలించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో మంగళవారం అనగా ఈరోజు చీరాల ఆర్వోబి వద్ద రావూరి మణికంఠ సాయి , జగతా సాయి వంశి, మానుపాటి శ్రీను అనే ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుకున్నారని చెప్పారు. ఈ ముగ్గురు నిందితులపై రైల్వే యాక్ట్ సెక్షన్ 153 కింద కేసు నమోదు చేయడం జరిగిందని చెప్పారు. ఈ సమావేశంలో జిఆర్పి ఎస్ ఐ కొండయ్య, ఆర్పి ఎఫ్ ఎస్ ఐ మనోజ్ కుమార్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యటకుల భద్రతపై పలు సూచనలు చేసిన అధికారులు



బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల మండలం సూర్యలంక సముద్ర తీరం వద్ద పర్యాటకుల భద్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంగళవారం గజఈతగాళ్లకు సూచనలు చేస్తున్న తహసిల్దార్ షలీమా, ఎంపీడీవో బాబురావు.. నిత్యం మైకులలో లోతుకు వెళ్లొద్దంటూ సూచనలు చేయడంతో పాటు నడుము లోతుకు మించి పర్యాటకులను లోపలకు పంపించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెప్పపాటులో జరిగే ప్రమాదాలను నియంత్రించ డానికి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పర్యాటకుల పద్ధతుపై ప్రత్యేక చొరవ తీసు కుంటున్నట్లు వివరించారు. సముద్రతీరంలో ఏఒక్క ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అందుకు కావలసిన ప్రణాళికలను సిద్ధం చేసుకుని పోలీసులు గజతగాళ్లు పర్యవేక్షణ చేయాలన్నారు. మైకులలో ప్రమాదాలపై అప్రమత్తత చేస్తూ పర్యటకుల భద్రత ధ్యేయంగా పనిచేయాలని సూచనలు చేశారు.

# పాస్టర్ ప్రకాశం హంతకులను అరెస్టు చేయాలి

### నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి – రిమ్స్ వద్ద దళిత సంఘాల నాయకులు డిమాండ్





ఒంగోలు, మేజర్‌న్యూస్: కనిగిరి మండలం మాచవరం గ్రామంలో పాస్టర్‌గా పనిచేస్తున్న కుదుముల ప్రకాశంను అత్యంత పాశవికంగా దాడి చేసి హత్య చేసిన వారిని, కఠినంగా శిక్షించాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే ఆగస్టు 5, 2025, అర్ధరాత్రి రెండు గంటల సమయంలో, కులం పేరుతో దూషించి ప్రకాశంపై హత్యాయత్నంకు పాల్పడడం తో, ఆనాటి నుండి కనిపించకుండా పోయాడని కుటుంబ సభ్యులు గత సోమవారం ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. మాచవరం గ్రామంలో తన సొంత స్థలంలో చర్చి నిర్మించుకోవడం, జీర్ణించుకోలేక కొంతమంది పాస్టర్ ప్రకాశంపై, కక్ష పెట్టుకొని అతనిని అనేక ఇబ్బందులు పెట్టి,కులం పేరుతో దూషించి,హత మార్చడానికి పథకం పన్ని, పాస్టర్ ప్రకాశంపై విచక్షణ రహితంగా దాడి చేసి, నోటిలో మూత్రం, మద్యం పోసి హింసించారు. మృతదేహాన్ని సుజన్ మాదిగతో పాటుగా, దళిత హక్కుల పరిరక్షణ సమితి నీలం నాగేంద్ర, మాదిగ సంక్షేమపోరాటసమితి ప్రతినిధులు సందర్శించారు.

**పాస్టర్ ప్రకాశం హంతకులపై కఠినంగా శిక్షించాలి – ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక**

పాస్టర్ ప్రకాశం హంతకులపై కఠినంగా శిక్షించాలని ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఆగస్టు 5వ తేదీన పాస్టర్ ప్రకాశంపై విచక్షణ రహితంగా దాడి చేసి, నోటిలో మూత్రం, మద్యం పోసి చిత్రహింసలకు గురిచేసి కనిగిరి ప్రాంతంలో కనిపిస్తే చంపి వేస్తామని బెదిరించి బురదలో పడేసి వెళ్లారు. ఈ అమానుష ఘటనతో తీవ్ర మనస్థాపానికి గురైన పాస్టర్ ప్రకాశం చూసించుకోవడానికి డబ్బులు లేక, ఇంటికి వెళ్తే చంపేస్తారేమోనన్న భయంతో, మతిస్థిమితం కోల్పోయి దాదాపు 50 రోజుల తర్వాత అక్టోబర్ 11వ తేదీ ఒంగోలులో తీవ్ర అనారోగ్యంతో తారస పడగా వారి కుటుంబ సభ్యులు రిమ్స్ హాస్పటల్ వద్దకు తీసుకురాగానే స్పృహ కోల్పోయారు. పాస్టర్ ప్రకాశంను ఇలాంటి దుస్థితికి తీసుకువచ్చి, కులం పేరుతో దూషించి, ప్రకాశం హత్యకు కుట్ర పన్నిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోనీ వారి కుటుంబానికి రక్షణ కల్పించి, బాధిత కుటుంబానికి 50లక్షలు ఆర్థిక సాయం అందించి న్యాయం చేయవలసిందిగా ప్రకాశం జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత సంఘాల నాయకులు, పాస్టర్ ప్రకాశం తల్లి కుదుములు విజయమ్మ, తండ్రి తిరుపాలు,సోదరుడు ఆదాము, కుదుముల షద్రక్, సోదరుని కుమారుడు కుదుములు ఇమ్మానీలు,సోదరి ఆలీషమ్మ,బావ ఆమోషు, బంధువులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# దళిత ఐపిఎస్‌ను బలిగొన్న మనువాదం

### కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శనలో దళిత నేత నీలం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : బిజెపి సనాతన పాలనలో దళిత జడ్జీలు, ఐఏఎస్, ఐపీఎస్‌లకూ భద్రత లేదని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద దళిత హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో హర్యానా అడిషనల్ డీజీపీ పూరన్ కుమార్ బలవన్మరణానికి నిరసనగా, పూరన్ భార్య ఐఎఎస్ అధికారిణి అమనీత్ న్యాయ పోరాటానికి మద్దతుగా ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా నీలం నాగేంద్ర మాట్లాడుతూ చిత్తూరు జిల్లా దళితుడైన వై పూరన్ కుమార్ 2001 బ్యాచ్ హర్యానా కేడర్ ఐపిఎస్‌గా ఎపికయ్యారన్నారు. విధి నిర్వహణలో సమర్థతతో పాటు నిజాయితీ కలిగిన అధికారిగా పూరన్ కుమార్‌కు రాష్ట్రపతి ఉత్తమ్ సేవా పతకం కూడా ఇచ్చారన్నారు. పోలీసు శాఖలో కుల వివక్షతో పాటు అనేక అక్రమాలకు వ్యతిరేకంగా పూరన్ కుమార్ గళమెత్తి పోరాడాడన్నారు. దీంతో పలువురు సీనియర్ పోలీస్ అధికారులు పూరన్ కుమార్‌పై పగబట్టి వేధించారన్నారు. చివరకు ఓ లంచం కేసులో ఇరికించడంతో, పూరన్ కుమార్ మనస్తాపానికి గురై, 8 పేజీల సూసైడ్ నోట్ రాసి, సర్వీసు రివాల్వర్‌తో కాల్చుకుని చనిపోయాడన్నారు. అక్టోబర్ 7 మంగళవారం చండీగఢ్ సెక్టార్ 11లోని తన బావమరిది నివాస భవనం సౌండ్ ప్రూఫ్ బేస్మెంట్లో కుమార్ బలవన్మరణానికి పాల్పడ్డారన్నారు. పూరన్ కుమార్ రాసిన సూసైడ్ నోట్‌లో డీజీపీ శత్రుజీత్ కపూర్, ఎస్పీ నరేంద్రతో సహా 10 మంది పోలీస్ అధికారులు తనను మానసికంగా ఎలా వేధించిందీ, తన కెరీర్ను నాశనం చేయడానికి పన్నిన కుట్రల్ని ప్రస్తావించారన్నారు. పూరన్ భార్య అమనీత్ 2001 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి అన్నారు. అమనీత్ ఫిర్యాదు మేరకు హరియాణా డీజీపీ శత్రుజీత్ కపూర్, ఎస్పీ నరేంద్ర బిజార్నియా తదితరులపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)తో పాటు ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పోటికలపూడి జజయరాం, దళిత నాయకులు కాకుమాను రవి, పిల్లి మాల్యాద్రి, మిట్నసల శాంత,కసుకుర్తి రాజు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ రాజాబాబును కలిసిన ఏపి జేఏసి అమరావతి మహిళా సంఘ నేతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఏపీ జేఏసీ అమరావతి ప్రకాశం జిల్లా ఉమన్ వింగ్ చైర్ పర్సన్ నర్రా విజయలక్ష్మి, జనరల్ సెక్రటరీ సిహెచ్ శ్రీదేవి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కె.రాజాబాబు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. మహిళా ఉద్యోగుల సమస్యల గురించి వారికి వివరించారు. మహిళల సమస్యలపై తనను ఎప్పుడైనా కలవచ్చని కలెక్టర్ వారు వారికి హామీ ఇచ్చారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సభ్యులు ఏ.సుమలత, ఏ.తిరు పతమ్మ, జి.అనం తలక్ష్మి, షేక్ హసీనా, గాయత్రితో పాటు కలె క్టరేట్ యూనిట్ సభ్యులు కలెక్టర్ ని కలిసిన వారిలో ఉన్నారు.